జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 24, ఫిబ్రవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## కలెక్టరేట్లలో వాట్సాప్ గవర్నెన్స్ సెల్

- వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించాలి
- రాబోయే రోజుల్లో వాట్సాప్ ద్వారా 500 సేవలందిస్తాం
- ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో, రైతు బజార్లలో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయాలి
- బెల్టు షాపులను ఏమాత్రం ఉపేక్షించొద్దు
- నిత్యావసరాల ధరలను సమీక్షించండి
- అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం



**అమరావతి:** జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్లో ప్రత్యేకంగా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సెల్ ఏర్పాటు చేసి, వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రజలు విస్తృతంగా ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు 500 సేవలు కల్పించనుందని తెలిపారు. సోమవారం సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి మిగతా.. 2లో

# జగన్.. జైలు సరే.. కోర్టుకు వెళ్లరా?

- ఇప్పటివరకూ ఎన్ఐఏ కోర్టుకు హాజరుకాని జగన్
- కోడికత్తి శీను ఒక్కరే హాజరు
- ఇప్పటికి 20 వాయిదాలకు జగన్ డుమ్మా
- సీఎంగా ఉన్నప్పుడు సెక్యూరిటీ సమస్యలన్న సాకు
- ఇప్పుడు జైళ్లకు వెళ్లి నేతలను పరామర్శిస్తున్న వైచిత్రి
- అయినా పట్టించుకోని ఎన్ఏఐ కోర్టు
- సాక్షి కోర్టుకు హాజరు కానవసరం లేదా?
- మరి కోడికత్తి శీనును ఎన్నాళ్లు కోర్టుకు తిప్పుతారు?
- సీబీఐ కేసులోనూ కోర్టుకు హాజరుకాని జగన్
- మినహాయింపుతో కోర్టుకు డుమ్మా కొడుతున్న వైనం
- ఈ వెసులుబాటు కోర్టులు సామాన్యులకూ ఇస్తాయా?
- జగన్‌కే ప్రత్యేకమా అంటున్న సామాన్యుడు
- మాజీ ప్రధాని పివి కంటే జగన్ గొప్పవాడా?
- తాజాగా ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి
- జగన్ కోర్టు మినహాయింపుల ప్రత్యేకత ఏమిటి?

మహానాడు ఫోకస్









(మార్తి సుబ్రహ్మణ్యం)

కోర్టులు గొప్పవా? వ్యక్తులు గొప్పవారా? అంటే కచ్చితంగా కోర్టులే గొప్పవి.

మరి కోర్టులు గొప్పవా? జగన్ గొప్పవాడా? అంటే నిస్సందేహంగా జగనే గొప్పవాడు.

అదేంటి? వ్యక్తుల కంటే కోర్టులే గొప్పవయినప్పుడు.. జగన్ అనే వ్యక్తి ఎలా గొప్పవాడవుతాడనే కదా మీ సందేహం?

యస్. జగన్ ఒక వ్యక్తి కాదు. ఒక శక్తి. ఒక వ్యవస్థ. అందుకే కోర్టుల కంటే జగనే మహాగొప్ప. అందుకు గత పదేళ్ల నుంచి కోర్టుల్లో కనిపిస్తున్న దృశ్యాలు.. వినిపిస్తున్న తీర్పులు.. ఇస్తున్న మినహాయింపులే సజీవ సాక్ష్యాలు. సీబీఐ కేసు విచారణకు మినహాయింపు.. ఎన్ఐఏ కేసులో కోర్టుకు రాకుండా మినహాయింపు.. ఇలా ఒకటేమిటి? జగనన్నకు అన్నీ మినహాయింపులే. మరి ఈ వెసులుబాటు ఏ పుల్లారావుకో, సుబ్బారావుకో ఉంటుందా? అంటే.. ఉండదు. ఎందుకంటే కోర్టులు కఠినంగా ఉంటాయి కాబట్టి! ఇది నిఖార్సయిన నిజం!!

వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసులో జైలులో ఉన్నప్పుడు కోర్టు ఆదేశాలతో బెయిల్‌పై బయటకొచ్చారు. సాక్షులను ప్రభావితం చేయకూడదని, ఎవరినీ బెదిరించకూడదని, అలా చేస్తే బెయిల్ రద్దవుతుందని సహజంగా ఉండే నిబంధనపై జగన్ కూడా సంతకం చేశారు. అంటే ప్రస్తుతం ఆయన బెయిల్‌పైనే ఉన్నట్లు లెక్క. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓడిపోయినా, తర్వాత గెలిచి సీఎం అయ్యారు. ఆ సందర్భంలో ప్రతి శుక్రవారం జరుగుతున్న సీబీఐ కోర్టుకు.. ఆయన సహ నిందితులయిన అధికారులు, ప్రజాప్రతినిధులు క్రమం తప్పకుండా హాజరుతున్నారు.

కానీ ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ మాత్రం ఏళ్ల తరబడి హాజరుకావడం లేదు. తాను సీఎంగా ఉన్నందున, ప్రతి వారం కోర్టుకు హాజరవుతే సెక్యూరిటీ సమస్యలు వస్తాయని.. దానితోపాటు బోలెడు ప్రజాధనం వృధా అవుతుందన్న 'అద్భుత వాదన'ను కోర్టువారు పెద్ద మనసుతో మన్నించి.. సరే నీకు మినహాయింపు ఇస్తున్నాం. నీ బదులు నీ న్యాయవాది హాజరుకావాలని అదే విశాల హృదయంతో వెసులుబాటు కల్పించారు. బహుశా కోరు కూడా.. అంతలావు ముఖ్యమంత్రిని కోర్టుకు పిలిపించడం ఏం బాగుంటుందని ఫీలయిందో ఏమో?!

అంతవరకూ బాగానే ఉంది. కానీ ముఖ్యమంత్రిగా ఉన్నందున కోర్టుకు వస్తే సెక్యూరిటీ సమస్యలు వస్తాయన్న అదే జగన్.. గత ఎనిమిది నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రిగా మారారు. అంటే ఆయన పార్టీ ఓడిపోయిందన్న మాట! ఆ ప్రకారంగా మరి ఇప్పుడు ఆయన ముఖ్యమంత్రి కానట్టే కదా? అలాంటప్పుడు దయగల కోర్టు ప్రభువులు.. 'జగనబ్బాయ్.. అప్పుడంటే నువ్వు సీఎంవి కాబట్టి నీ వాదనలు ఆలకించి మినహాయింపు ఇచ్చాం. ఇప్పుడు నువ్వు ఉత్తి పులివెందుల ఎమ్మెల్యేవి మాత్రమే. ప్రతిపక్ష నేతవి కూడా కాదు. కాబట్టి అర్జెంటుగా వచ్చే శుక్రవారం నుంచి నీ సహనిందితులతోపాటు కోర్టు బోనులో నిలబడాల్సిందే'నని కదా ఆదేశించాల్సింది? సహజంగా పామరులు కూడా కోర్టు నుంచి అలాంటి తీర్పే ఆశిస్తారు కదా?



మరి ఇప్పటివరకూ సీబీఐ కోర్టు వారు అలాంటి ఆదేశాలు ఎందుకు ఇవ్వడం లేదు? సరే.. జగనంటే తాను ఇంకా ముఖ్యమంత్రిని అన్న భావనతోనే ఉంటారు. జనం తనను ఓడించి తప్పు చేశారనుకుంటారు. ఈవీఎంలు మాయ చేసి తనను ఓడించినా తనకు 40 శాతం ఓట్లు వచ్చినందున, ఇంకా తానే సీఎంనని మానసికంగా భావిస్తుండవచ్చు. అందులో తప్పులేదు. ఎవరి ప్రపంచంలో వారు బతుకుతుంటారు.

కానీ సీబీఐ కోర్టు అలా అనుకోకూడదు. అనుకోదు కదా? అన్నది బుద్ధిజీవుల వ్యాఖ్య. పైగా సుప్రీంకోర్టు కూడా జగన్ సహా, ప్రజాప్రతినిధులపై ఉన్న కేసులను ఏడాదిలోగా తెమల్చమని తీర్పు కూడా ఇచ్చిందాయె? మరి జగన్‌కు ఇచ్చిన కోర్టు విచారణ హాజరు మినహాయింపును రద్దు చేయడానికి సీబీఐ కోర్టుకు ఉన్న అడ్డంకి–మొహమాటం ఏమిటో అర్థం కావడం లేదని, అటు నల్లకోటు వేసుకున్న న్యాయనిపుణులూ తెల్లబోతున్నారు.

ఇక సీబీఐ కోర్టు హాజరును పక్కనపెడితే.. కోడికత్తి కేసు విచారిస్తున్న, ఎన్ఐఏ కోర్టులోకి అడుగుపెడదాం. జగనన్న విపక్ష నేతగా ఉన్నప్పుడు.. ఎన్నికల సమయంలో విశాఖ ఎయిర్‌పోర్టులో ఆయనపై శీను అనే యువకుడు కోడికత్తితో దాడి చేసి, గాయపరిచారు. గాయమంటే.. ఎయిర్‌పోర్టులో ఉన్న ఫస్ట్‌ఎయిడ్ బాక్స్, సమీపంలో ఏ ఆర్ఎంపీ డాక్టర్ దగ్గరకు వెళ్లినా కట్టుకట్టేంత గాయమన్నమాట!

అయినా సరే.. జగనన్న వైజాగ్ ఆసుపత్రికి కాకుండా విమానమెక్కి, హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. సహజంగా రక్తంతో ఉన్న మనిషిని విమానంలోకి అనుమతించరు. అది నిబంధనకు విరుద్ధం. సరే. అప్పట్లో వైసీపీ–బీజేపీ భాయ్ భాయ్ కాబట్టి ఆ నిబంధన అడ్డువచ్చి ఉండదు. పోనీ హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి జగన్ దగ్గరకు వెళ్లిన పోలీసులకు, ఆయనేమైనా వాంగ్మూలం ఇచ్చారా అంటే అదీ లేదు. "నేను మీ ఏపీ పోలీసులను నమ్మనే నమ్మను. మీకు స్టేట్‌మెంట్ ఇచ్చేదిలేది పొమ్మని" ఏపీ పోలీసులను వెళ్లగొట్టారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి అయిన జగన్.. అదే పోలీసు సేవలను అడ్డగోలుగా వాడుకున్నారు. అది వేరే విషయం.

జగనన్నపై కోడికత్తితో దాడి చేసిన శీను అనే యువకుడిని.. చావచితక్కొట్టి బొక్కలో వేసిన పోలీసులు, అతగాడిని జైలుకు పంపించారు. దీనిని విచారణకు స్వీకరించిన ఎన్ఐఏ పోలీసులు అన్ని కోణాల్లో విచారించారు. చివరాఖరకు కోడి కత్తి శీను కేసులో పసలేదని, ఇందులో కుట్ర, హత్యకోణం లేదని తేల్చేశారు. కొన్నేళ్ల తర్వాత ఇచ్చిన ఈ నివేదికతో, ముద్దాయిగా ఉన్న కోడికత్తి శీనును ఏమైనా వెంటనే విడుదల చేశారా అంటా అదీ లేదు. పాపం అతగాడు బెయిల్ కోసమే ఏళ్లపాటు చకోరపక్షిలా వేచిచూడాల్సి వచ్చింది.

ఎందుకంటే బాధితుడు జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం ఇవ్వలేదు కాబట్టి. గతంలో సీబీఐ కోర్టుకు రావాలని ఆదేశిస్తే.. ఎక్కడో ఉన్న హైదరాబాద్‌కు రావాలంటే.. సెక్యూరిటీ సమస్య– ప్రజాధనం వృధా అని సాకులు చెప్పిన జగనన్న, తాడేపల్లికి సమీపంలోనే ఉన్న ఎన్ఐఏ కోర్టుకూ రాకపోవడమే వింత. "మీరు అంతగా నన్ను చూడాలనుకుంటే కోర్టు అధికారిని ఇంటికి పంపించి.. నా సాక్ష్యాన్ని నమోదు చేసుకో"మని, జగనన్న ఎన్ఐఏ కోర్టుకే బంపర్ ఆఫర్ ఇచ్చారు. న్యాయవ్యవస్థలో ఇలాంటి బంపర్ ఆఫర్లు ఉంటాయని, అప్పటికి చాలామంది లాయర్లకూ తెలిసి ఉండకపోవచ్చు!

అది ఇంకా కోర్టులో నలుగుతూనే ఉంది తప్ప, జగనన్న బెజవాడలోనే ఉన్న ఎన్ఐఏ కోర్టుకు మాత్రం రాకుండా ముఖం చాటేస్తూనే ఉన్నారు. జగన్ వచ్చి సాక్ష్యం చెబితే తప్ప, కోడికత్తి శీనుకు మోక్షం ఉండదు. కానీ జగన్ రారు. ఆ కేసు తేలదు. దానిపై దయగల కోర్టు వారు కూడా ఏమీ తేల్చరు. మిగతా.. 2లో



05 పోలవరం, అమరావతిని పట్టాలెక్కించాం



06 జీవీ రెడ్డి రాజీనామా



08 దమ్ముంటే బీఆర్ఎస్ స్కాంలన్నీ సీబీఐకి అప్పగించండి



## తొలి ప్రాధాన్యత ఓట్లతోనే..
## కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవాలి

- పార్టీ నేతలతో మంత్రి లోకేష్ సమీక్ష

**అమరావతి, మహానాడు:** ఉభయగోదావరి, కృష్ణా–గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో ఘన విజయం సాధించాలని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ సీనియర్ నేతలతో మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ప్రచారానికి అతితక్కువ సమయం మాత్రమే ఉండటంతో టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రతిఓటరును అభ్యర్థించాలని అన్నారు. ఎన్నికల ముందురోజు శివరాత్రి పండుగ నేపథ్యంలో ప్రతి ఓటరు పోలింగ్ బూత్ లకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా ఇన్ చార్జి మంత్రులు, శాసన సభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్నికల రోజు పరిస్థితిని ఎప్పటికప్పుడు కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షించేందుకు వార్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కూటమి నాయకులంతా కలసికట్టుగా పార్టీ అభ్యర్థుల ఘన విజయానికి కృషిచేయాలని కోరారు.

ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, జోనల్ కోఆర్డి నేటర్లు సుజయకృష్ణ రంగారావు, ఎం.వి సత్యనారాయణ రాజు, దామచర్ల సత్య, మందలపు రవి తదితరులు పాల్గొన్నారు. మిగతా.. 2లో

## ఫిక్స్ అయిపోండి... 5 ఏళ్ళలో 'హొదా' లేదు!

- కాదంటారా... జర్మనీ వెళ్ళిపోండి
- నిబంధనల ప్రకారమే వైసీపీకి ప్రతిపక్ష హొదా దక్కలేదు
- అన్నీ తెలిసే ఆ పార్టీ నేతలు సభా సమయం, ప్రజాధనం వృథా చేస్తున్నారు
- సభకు వస్తే తెలుస్తుందని సమయం ఎంత ఇస్తారనేది
- గవర్నర్ ప్రసంగ సమయంలో వైసీపీ తీరు విచారకరం
- అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**మంగళగిరి,మహానాడు:** 'వైసీపీకి ప్రతిపక్ష హొదా అనేది ఈ అయిదేళ్లలో రాదు. ఫిక్స్ అయిపోండి. అది ముఖ్యమంత్రి చంద్రబాబు, నేనో కావాలని చేసింది కాదు. ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం, మన రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనల ప్రకారం ఆ పార్టీకి ప్రతిపక్ష హొదా ఇచ్చే అవకాశం లేదు. దీన్ని ఆ పార్టీ నాయకుడు, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు అర్థం చేసుకోవాల'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. భారతదేశ ప్రజాస్వామ్య పద్ధతుల ప్రకారం ప్రతిపక్ష హొదా దక్కడానికి కావల్సినన్ని సీట్లను వైసీపీ గెలవలేకపోయింది. ఆ విషయం తెలిసినా కావాలనే వైసీపీ నాయకులు విలువైన శాసనసభా సమయం వృథా చేస్తున్నారు. సీట్ల శాతం ప్రకారమే భారతదేశంలో నిబంధనలుంటాయి.. ఓట్ల శాతం ప్రకారం ప్రతిపక్ష హొదా కావాలంటే వైసీపీ పార్టీ నాయకులు జర్మనీ వెళ్లిపోతే బాగుంటుందని సూచించారు. ఇటీవలే జర్మనీలో ఎన్నికలు నిర్వహించారు.. అక్కడ ఓట్ల శాతాన్ని పరిగణనలోకి తీసుకొంటారని, ఇక్కడ సీట్లు ప్రాతిపదికగా ఉంటుందని వైసీపీ వాళ్లు గ్రహించాలన్నారు.

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయిన నేపథ్యంలో గవర్నర్ ప్రసంగం అనంతరం పవన్ కల్యాణ్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. "రాష్ట్ర అసెంబ్లీలో రెండో అతి పెద్ద పార్టీగా జనసేన ఉంది. జనసేన కంటే ఒక సీటు అధికంగా తెచ్చుకొని ఉంటే వైసీపీకి ప్రతిపక్ష హొదా అడగకుండానే వచ్చేది. కానీ, వారికి ప్రజలు కేవలం 11 సీట్లను మాత్రమే ఇచ్చారు. ఇది ప్రజలు ఇచ్చిన తీర్పు. దీన్ని వైసీపీ నాయకులు అర్థం చేసుకోవాలి. మిగతా.. 8లో

## బీజేపీని బొందపెడితేనే
## తెలంగాణకు నిధులు వస్తాయ్

- గెలుస్తామని బీరాలు పలుకుతున్నవాళ్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదు?
- వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన చరిత్ర వాళ్లది
- బీసీ అయిన బండిసంజయ్ ఉన్న పార్టీ అధ్యక్ష పదవిని కిషన్ రెడ్డి తీసుకుండు
- ఓట్లు అడిగే అర్హత సంజయ్, కిషన్ రెడ్డికి లేదు
- కరీంనగర్‌లో ప్రచార సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**కరీంనగర్:** కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ఆనాడు సోనియమ్మ మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నారు. పీవీ నరసింహారావు లాంటి ఎంతోమందిని అందించిన ఘనత ఈ గడ్డకు ఉంది. ఈ గడ్డ రాజకీయ చైతన్యానికి మారుపేరు.



కరీంనగర్ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత జీవన్ రెడ్డిది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించాలని బీఆరెస్ నేతలు కేసీఆర్, హరీష్, కేటీఆర్ పిలుపునిస్తున్నారు. ఎవరైనా మిగతా.. 2లో



03 మాలలను గ్రూప్-4లో చేర్చాలి



03 వేం నరేందర్ రెడ్డికి ఒక్క నిమిషం దొరకడం లేదా?

## రాహుల్ చెప్పిండు... లేకుంటే
## ఈ రెడ్డి కొడుకులు ఎప్పుడు కానిస్తుండె?


- నన్ను లాలూ ప్రసాద్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేసాడు
- నన్ను కేంద్ర మంత్రి కాకుండా అడ్డుకుంది వీళ్ళే..కొడుకులు
- యాదవులకు అన్నిట్లో ప్రాధాన్యత లేకుంటే ఇప్పటినుండి ఊరుకునేది లేదు
- రెడ్లపై అంజన్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్:** మాజీ ఎంపి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్ రెడ్డి సామాజికవర్గ నేతల పెత్తనంపై అగ్గిరాముడయ్యారు. ఆ కొడుకులు.. ఈ కొడుకులంటూ రెడ్డి నేతలపై శివాలెత్తారు. కాంగ్రెస్‌లో బీసీలను రెడ్డికొడుకులే అణగదొక్కుతున్నారంటూ విరుచుకుపడ్డారు. రెడ్లు ఓడిపోయినా మళ్లీ వాళ్లకే టికెట్లు ఇస్తారని, బీసీలకు మాత్రం ఇవ్వరని ధ్వజమెత్తారు. నేరుగా జీవన్‌రెడ్డి, మున్నూరు కాపు నేత దానం నాగేందర్‌ల పేర్లు ప్రస్తావించారు. ఇప్పటికే కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రెడ్లపై బహిరంగంగానే విరుచుకుపడుతుంటే.. కొత్తగా మరో బీసీ నేత అంజన్న ఆయన సరసన చేరారు. సో.. తెలంగాణ కాంగ్రెస్‌పై రెడ్లపై తిరుగుబాటుకు తెరలేచినట్లే. మిగతా.. 2లో



అంజన్‌కుమార్


జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
2
డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 24, ఫిబ్రవరి 2025||











బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం. అంతకముందు అసెంబ్లీకి చేరుకున్న గవర్నర్‌కు స్వాగతం పలికిన సభాపతి అయ్యన్నపాత్రుడు , మండలి ఛైర్మన్ మోషేన్ రాజు , సీఎం చంద్రబాబు నాయుడు . సభకు హాజరైన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌గా, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.

# జగన్.. జైలు సరే.. కోర్టుకు వెళ్లరా?

మొదటి పేజీ తరువాయి..

జగన్ సాక్షిగా హాజరుకావడం లేదు కాబట్టి ఈ కేసు కొట్టివేస్తున్నామని తీర్పు ఇవ్వదు.

అయినప్పటికీ, సీబీఐ కోర్టు మాదిరిగానే ఎన్ఏఐ కోర్టు కూడా జగనన్నపై పెద్దమనసు చూపడం, న్యాయస్థానాల విశాల హృదయానికి నిలువెత్తు నిదర్శనం. మరి ఎవరన్నారు.. కోర్టులు చాలా కఠినంగా వ్యవహరిస్తాయని?.. ఇంత ఉదారత చూపిస్తుంటే!

సరే.. బెజవాడలోనే ఉన్న ఎన్ఐఏ కోర్టుకు వెళ్లని జగనన్న.. పక్కన ముప్పావుగంట ప్రయాణం చేస్తే వచ్చే గుంటూరు జైలుకు, ఐదు నిమిషాల్లో చేరగలిగే బెజవాడలోని గాంధీనగర్ జైలుకు మాత్రం బాగానే వెళుతున్నారు. బెజవాడలోని ఎన్ఐఏ కోర్టుకు వెళితే వచ్చే లా అండ్ ఆర్డర్ సమస్య.. గుంటూరు జైల్లో ఉన్న నందిగం సురేష్‌ను, బెజవాడ జైల్లో ఉన్న వంశీని పరామర్శించేందుకు మాత్రం ఉండదా? అన్నది బుద్ధిజీవుల సందేహం. అయినా ఒక దళితుడైన కోడి కత్తి శీనును, అమానవీయంగా ఏళ్ల తరబడి జైల్లో ఉంచి.. అదే దళితులపై దాడి కేసులో అరెస్టయిన వంశీని పరామర్శించడం ఏమిటో జగనన్నకే తెలియాలి. మరి జగనన్న దళితులను సమర్థిస్తున్నట్లా? వ్యతిరేకిస్తున్నట్లా?

అసలు కోర్టు హాజరు విషయంలో సామాన్యులకు, వీఐపీల వివక్ష ఎందుకు? చట్టం అందరికీ సమానమైనప్పటికీ, ఒకరికే చుట్టంగా మార్చడం ఏమిటి? అంటే వైద్యులు పర్సు చూసి వైద్యం చేసినట్లు.. కోర్టులు వ్యక్తుల స్థాయిని బట్టి వ్యవహరిస్తాయా అన్నది మేధావుల ప్రశ్న.

పివి నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలో యూరియా స్కామ్‌లో కోర్టు విచారణకు హాజరయ్యారు. మరి సీఎంలే ఇన్ని వెసులుబాట్లు తీసుకుంటే ప్రధాని ఇంకెన్ని వెసులుబాట్లు వాడుకోవాలి? కానీ తానొక ప్రధానమంత్రినన్న భావన పక్కనపెట్టి, చట్టాన్ని గౌరవించి కోర్టుకు హాజరయ్యారు. మరి పివి ఒటే జగన్ గొప్పవారా? అందాకా ఎందుకు? తాజాగా ఎన్నికల కేసుకు సంబంధించి ప్రజాప్రతినిధుల కోర్టుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఎలాంటి భేషజం లేకుండా హాజరయ్యారు.

అంతేగానీ ఆయన కూడా జగన్ మాదిరిగా..నేను కోర్టుకు హాజరయితే సెక్యూరిటీ సమస్యలు వస్తాయని తప్పించుకోలేదు. కోర్టుకు ప్రజాప్రతినిధులే విలువ ఇవ్వనప్పుడు సామాన్యుల నుంచి గౌరవం ఎలా ఆశిస్తారన్నది బుద్ధిజీవుల ప్రశ్న. ఇప్పుడు చెప్పండి బ్రో.. కోర్టుల కంటే జగన్ గొప్పవాడా? కాదా?!



హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జోయెల్ డేవిస్



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కౌన్సిల్ హాల్లో మహిళా ఎమ్మెల్యేలు

# ట్రిలియన్ డాలర్ల జీడీపీ సాధించే లక్ష్యంతో తెలంగాణ

- చైనా ప్లస్ వన్ గమ్యస్థానంగా హైదరాబాద్
- ఆమ్ జెన్ కార్యాలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు

హైదరాబాద్: అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్ జెన్ హైదరాబాద్‌లో తమ న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించింది. సోమవారం హైదరాబాద్‌లో హైటెక్ సిటీ సమీపంలో ని అమ్జెన్ కార్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అమ్జెన్ ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించారు. అమ్జెన్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే, అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్, అమ్జెన్ ఇండియా ప్రతినిధి సోమ్ చటోపాధ్యాయ, అమ్జెన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గుల్లపల్లి ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

ఔషధాల శ్రేణిని మరింత సాంకేతికంగా అభివృద్ధి చేసేందుకు అమ్జెన్ హైదరాబాద్లో ఈ కొత్త సెంటర్ నెలకొల్పింది. ఏఐ, డేటా సైన్స్ డిజిటల్ సామర్థ్యాలతో ఇన్నోవేషన్ సైట్ గా దీన్ని అభివృద్ధి చేస్తోంది. 2025 నాటికి %వి%200 మిలియన్ల (దాదాపు రూ.1600 కోట్లు) పెట్టుబడి పెడుతుంది. రాబోయే సంవత్సరాల్లో మరిన్ని పెట్టుబడులకు ప్రణాళిక చేస్తోంది. దీంతో బయో ఫార్మా రంగంలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

ఈ సెంటర్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అమ్జెన్ కార్యకలాపాల విస్తరణతో హైదరాబాద్ బయోటెక్ హబ్గా తన స్థానాన్ని మరింత బలోపేతమైందన్నారు. 'గత ఏడాది ఆగస్టులో శాన్ ఫ్రాన్సిస్కో వెళ్లినప్పుడు ఆమ్ జెన్ రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ను సందర్శించాను. ఔషధాలపై పరిశోధన, కొత్త ఔషధ ఆవిష్కరణల ద్వారా ప్రజల జీవితాలను మార్చేందుకు అమ్జెన్ చేస్తున్న ప్రయత్నాలను అడిగి తెలుసుకున్నాను. మాతో భాగస్వామ్యం పంచుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తామని అప్పుడే ఆహ్వానించాను. ప్రపంచంలోనే పేరొందిన బయో టెక్ కంపెనీ ఆమ్జెన్ ఇప్పుడు హైదరాబాద్లో ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పడం ఆనందంగా ఉంది...' అన్నారు.

'తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే లైఫ్ సైన్సెస్, ఫార్మా, బయో–టెక్ రంగాల్లో అగ్రగామిగా ఉంది. ట్రిలియన్ డాలర్ల జీడీపీ సాధించే లక్ష్యంతో తెలంగాణ అడుగులేస్తోంది. చైనా ప్లస్ వన్ గమ్యస్థానంగా హైదరాబాద్ ప్రపంచంలోనే గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రజా




ప్రభుత్వం పని చేస్తోంది...' అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చే పరిశ్రమల అభివృద్ధి, దీర్ఘకాలిక విస్తరణ ప్రణాళికలను తప్పకుండా మా ప్రభుత్వం సహకరిస్తుందని, పరిశోధనలు, నైపుణ్యాల అభివృద్ధి, విద్యలో భాగస్వామ్యం పంచుకునే కార్యకమాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

అమ్జెన్ వంటి ప్రపంచ అగ్రగామి సంస్థలు రాష్ట్రానికి రావటం కొత్త అవకాశాలను తెచ్చి పెడుతుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బయోటెక్, టెక్నాలజీ రెండింటి సమ్మిళితంగా ఆవిష్కరణలకు కొత్త వేదిక ఏర్పడిందని అభిప్రాయపడ్డారు. త్వరలోనే హైదరాబాద్ వరల్డ్ బయో టెక్ హబ్గా మారుతుందని ఆకాంక్షను వ్యక్తం చేశారు. రోగులకు మెరుగైన సేవలందించడానికి, ప్రపంచవ్యాప్తంగా నెట్వర్క్తో పాటు సాంకేతికతను ఉపయోగించుకోవాలనే మా ప్రయత్నంలో ఈ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కొత్త మైలురాయిని సూచిస్తుందని అమ్జెన్ ఛైర్మన్, చీఫ్ ఎగ్జ్క్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే అన్నారు. సంస్థ విస్తరణకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రపంచ వ్యాప్తంగా దాదాపు వంద దేశాల్లో అమ్జెన్ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఈ సంస్థలో 28 వేల మంది ఉద్యోగులున్నారు. ప్రపంచంలో అత్యంత సంక్లిష్టమైన వ్యాధులకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో లక్షలాది మంది రోగులకు ఆరోగ్యం అందించేందుకు అమ్జెన్ వినూత్నమైన ఔషధాలను కనుక్కొని తయారు చేస్తోంది. 40 ఏళ్ల కిందట అమ్జెన్ బయోటెక్ ఫార్మా పరిశ్రమను స్థాపించింది. క్యాన్సర్, గుండె జబ్బులు, బోలు ఎముకల వ్యాధి, ఇన్ఫ్లమేటరీ వ్యాధులు, అరుదైన వ్యాధుల చికిత్సరే ఇప్పటికే ఉన్న ఔషధాలతో పాటు విస్తృతమైన మరియు లోతైన పరిజ్ఞానం తో అమ్జెన్ తమ ఉత్పతులను అభివృద్ధి చేస్తోంది.

# రాహుల్ చెప్పిండు... లేకుంటే
# ఈ రెడ్డి కొడుకులు ఎప్పుడో కానిస్తుండే?

మొదటి పేజీ తరువాయి..

యాదవ్ ఏమన్నారంటే.. రాహుల్ గాంధీ చెప్పిండు..అందుకే కులగణన జరిగింది..లేకుంటే ఈ కొడుకులు ఎప్పుడు కానిస్తుండే. తెలంగాణనే అడ్డుకున్నారు ఈ కొడుకులు( రెడ్లు). రాజ్య సభ యాదవులదే. అందుకే అనిల్ కి ఇచ్చారు. ఓడిపోయే సమయంలో నాకు ఎంపీ టిక్కెట్ ఇచ్చారు.

ఇంట్ల కూర్చున్న వాణ్ణి తెచ్చి (దానం నాగేందర్ ) టిక్కెట్ ఇచ్చి పార్టీ ఎంపీ సీట్ కోల్పోయింది.నాకు వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ భజనగాళ్ళు ( రెడ్లు) ఇవ్వలేదు. నన్ను లాలూ ప్రసాద్ యాదవ్ సోనియా గాంధీకి చెప్పి వర్కింగ్ ప్రెసిడెంట్ చేసాడు. ఉత్తమ్, జగ్గారెడ్డి నాకు అడ్డ తగిలారు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వొద్దని. నన్ను కేంద్ర మంత్రి కాకుండా అడ్డుకుంది వీళ్ళే .కొడుకులు. వీళ్ళ వల్లనే( రెడ్ల వల్ల) నష్టం అయింది. ఎమ్మెల్యేగా ఓడిపోయి ఎంపీగా పోటీ చేస్తారు ఈ నా కొడుకులు ( రెడ్లు) ..మనకేమో టిక్కెట్ ఇవ్వరు. జీవన్ రెడ్డి ఓడిపోయిండు. మరి టిక్కెట్ ఎందుకు ఇచ్చిండ్రు మళ్ళీ ఎంపీగా? వాణ్ణి దానం నాగేందర్‌ని పక్కపార్టీ వాణ్ణి తీసుకొచ్చి ఎంపీ టిక్కెర్ ఇచ్చారు.

గెలిచే టైంలో నాకు ఎంపీ టిక్కెట్ ఇవ్వలేదు.మొన్న సికింద్రాబాద్ ఎంపీ టిక్కెట్ ఇస్తే నేను గెలిచేవాన్ని.. వానికి టిక్కెట్ ఇచ్చినందుకే పార్టీ ఓడిపోయింది. గెలిచే టైంలో టిక్కెట్ ఇచ్చినా దానం ఓడిపోయాడు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు భజన సంఘాలు వచ్చాయి కాంగ్రెస్ లోకి. మాకు (యాదవులకు )అన్నిట్లో ప్రాధాన్యత లేకుంటే ఇప్పటినుండి ఊరుకునేది లేదు.

ఎమ్మెల్యేగా ఓడిపోయి ఎంపీగా పోటీ చేస్తారు ఈ నా కొడుకులు (రెడ్లు). మనకేమో (బీసీ) టిక్కెట్ ఇవ్వరు' అని కాంగ్రెస్ పార్టీలో రెడ్డి నాయకులతోపాటు రెడ్డి సామాజికవర్గంపై అంజన్ కుమార్ యాదవ్ వివరించారు. ఇప్పటికే ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న) బహిరంగంగా తీవ్ర వ్యాఖ్యలు చేస్తుండగా.. తాజాగా ఆయన బాటలో అంజన్ కుమార్ యాదవ్ నిలిచారు. అంజన్ కుమార్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో కలకలం సృష్టిస్తున్నాయి.

# బీజేపీని బొందపెడితేనే తెలంగాణకు నిధులు వస్తాయ్

మొదటి పేజీ తరువాయి..

తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు ఇతర పార్టీ అభ్యర్థులను ఓడించాలని ప్రచారం చేస్తారు. కానీ.. ఏ అభ్యర్థిని గెలిపించేందుకు కాంగ్రెస్‌ను ఓడించాలని కెసిఆర్, హరీష్, కేటీఆర్ చెబుతున్నారు? మీ అభ్యర్థి ఎవరు అని మేం ప్రశ్నిస్తున్నాం. కేసీఆర్‌ను ఈ వేదికగా సూటిగా ప్రశ్నిస్తున్నా. మీ కుటుంబ సభ్యులు, మీ పార్టీ నేతలు ఓట్లు ఎవరికి వేయాలని మీరు ప్రచారం చేస్తున్నారు. బీఆరెస్ బీజేపీ చీకటి ఒప్పందంలో భాగంగానే కాంగ్రెస్ ను ఓడించాలని ప్రచారం చేస్తున్నారు. కేసుల నుంచి తప్పించుకునేందుకు ఢిల్లీలో సాగిలపడుతున్నారు. ఉప ఎన్నికలు వస్తే గెలుస్తామని బీరాలు పలుకుతున్నవాళ్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదు? ప్రజాస్వామికవాదులు ఆలోచన చేయండి.

35 వేల మంది టీచర్ల బదిలీలు, 22 వేల మంది టీచర్ల ప్రమోషన్లు ఏడాదిలో చేసింది నిజమైతే కాంగ్రెస్ కు ఓటు వేయండి. మీ గుండెలపై చేయి వేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయండి. టెట్ నిర్వహించి 11 వేల మంది నియామకపత్రాలు ఇచ్చింది నిజమైతే కాంగ్రెస్ కు ఓటు వేయండి. గుండెలపై చేయి వేసుకుని ఆలోచన చేయండి. ప్రతీ నెల ఒకటో తారీఖున మీ జీతాలు మీ ఖాతాలో పడితేనే ఓటు వేయండి.

గతంలో మీ జీతాలను కూడా మీరు అడుక్కునే పరిస్థితి కల్పించింది కెసిఆర్ కాదా?ఐటీఐలను ఎటీసీలుగా అప్ గ్రేడ్ చేసింది నిజమైతే మాకు ఓటు వేయండి. రాబోయే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నాం. క్రీడల్లో రాణించిన వారిని ప్రోత్సహించేందుకు వారికి ఉద్యోగం ఇచ్చింది నిజం కాదా? పారాలింపిక్స్‌లో విజయం సాధించిన అమ్మాయికి ఉద్యోగం, నగదు ప్రోత్సాహం అందించింది నిజం కాదా?

నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దేశంలోనే మొదటిసారిగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. ఇదొక విప్లవం. ఇది ఒక మార్పు. బీఆర్ఎస్ కు అసూయ, ద్వేషం, కోపం, అక్కసు ఉండటం సహజం. ఎందుకంటే వాళ్లు కూర్చోవాల్సిన కుర్చీల్లో మేం కూర్చున్నాం. బీఆరెస్ ప్రభుత్వం ఉన్నన్ని రోజులు ఢిల్లీకి పోయేది లేదన్నారు. అధికారంలో పోయాక చీకట్లో కాళ్లు పట్టుకుని వెలుగులో ముచ్చట్లు చెబుతుండ్రు.

తొలి ఏడాదిలోనే 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ది. వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన చరిత్ర వాళ్లది.. కానీ వరికి బోనస్ అందిస్తున్న ఘనత మాది. కాళేశ్వరం కూలిపోయినా పంటలకు నీళ్లు ఇచ్చి, గిట్టుబాటు ధర ఇచ్చి వడ్లు కొనుగోలు చేశాం. ఏం పాపం చేసిందని కాంగ్రెస్ ను ఓడించాలని అంటున్నారు? దేశంలో ఏ రాష్ట్రంలోనైనా మొదటి ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చి ఉంటే మేం ఓట్లు అడగం అని మోదీకి సవాల్ విసురుతున్నా.

రెండుసార్లు బండి సంజయ్ ను గెలిపిస్తే ఏం తీసుకొచ్చిండు? పెద్ద బీసీ మోదీ, చిన్నబీసీ సంజయ్ కలిసి కనీసం బీసీల లెక్కలు కూడా తేల్చలేదు. బలహీన వర్గాల లెక్కలు తీసిన ఘనత మాది.. అందుకు కాంగ్రెస్ ను ఓడించాలని చెబుతున్నారా? జనగణనలో కులగణన చేర్చాలని మేం డిమాండ్ చేస్తున్నాం. సంజయ్ కు నేను విజ్ఞప్తి చేస్తున్నా మీ అధికారులను అడుగు బీసీలలో ముస్లింలను చేర్చింది ఎవరో? గుజరాత్ లో 39 ముస్లిం కులాలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నది నిజం కాదా?

మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లింలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నది నిజం కాదా?నాపై విమర్శలు చేసి మొత్తం బీసీలకే ద్రోహం చేయాలని అనుకుంటున్నావా? బీసీ రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేకనే బీజేపీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతోంది. వచ్చే అసెంబ్లీలో పాలకు పాలు నీళ్లకు నీళ్లు చూపిస్తాం.దమ్ముంటే చర్చకు రండి. సికింద్రాబాద్ లో బండారు దత్తాత్రేయ ఉన్న బీసీ సీటును కిషన్ రెడ్డి తీసుకుండు. బీసీ అయిన బండిసంజయ్ ఉన్న పార్టీ అధ్యక్ష పదవిని కిషన్ రెడ్డి తీసుకుండు. కానీ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ఒక బీసీ మహేష్ గౌడ్ కు ఇచ్చింది.

బీసీల సీట్లు గుంజుకున్న కిషన్ రెడ్డి కూడా బీసీల గురించి మాట్లాడుతుండు. మందకృష్ణను కౌగిలించుకున్న మోదీ ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేయలేదు. కానీ మీ రేవంతన్న ఎస్సీ ఉపకులాల వర్గీకరణ అమలు చేసేందుకు చర్యలు తీసుకుండు. బీజేపీకి ఎనిమిది ఎంపీలను ఇచ్చినా తెలంగాణకు చిల్లిగవ్వ కూడా తీసుకురాలేదు.

ఓట్లు అడిగే అర్హత సంజయ్, కిషన్ రెడ్డికి లేదు. బీజేపీని బొందపెడితేనే తెలంగాణకు నిధులు వస్తాయ్. బీజేపీని బొందపెట్టి తెలంగాణకు నిధులు సాధించుకుందాం.

# కలెక్టరేట్లలో వాట్సాప్ గవర్నెన్స్ సెల్

మొదటి పేజీ తరువాయి..

నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన వాట్సాప్ గవర్నెన్స్ అమలు ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాట్సాప్ గవర్నెన్స్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి వారు ఈ సేవలను విస్తృతంగా ఉపయోగించుకునేలా చేయడంపై అధికారులందరూ ప్రత్యేక దృష్టి కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్లందరూ ఈ విషయంలో కీలకంగా పనిచేయాల న్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వాట్సాప్ గవర్నెన్స్ కోసం ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు



చేసి, ఆయా జిల్లాల్లో వాట్సాప్ గవర్నెన్స్ అమలును పర్యవేక్షించాలన్నారు.

ప్రభుత్వ సేవలు ప్రజలకు చాలా సులభతరంగా అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని, ఇందులో వాట్సాప్ గవర్నెన్స్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల్లో ప్రభుత్వ సేవలు వాట్సాప్ ద్వారా సులభంగా పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించేలా క్యూఆర్ కోడ్ ప్రదర్శించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల నుంచి వినతులు, వాటి పరిష్కారాలు కూడా మెరుగవ్వాలన్నారు. అలాగే ప్రభుత్వానికి ప్రజలు చెల్లించాల్సిన బిల్లులు కూడా వాట్సాప్ ద్వారా విరివిగా జరిగేలా చూడాలని ఆ దిశగా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు.

చాలా మంది ప్రజల్లో వాట్సాప్ గవర్నెన్స్ ఎలా ఉపయోగించాలో సరైన అవగాహన లేదని, వారిలో అవగాహన పెంచేలా ప్రసార మాధ్యమాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. గ్రామ, వార్డ్ సచివాలయాల్లో కూడా ఆ ప్రాంత ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ పట్ల అవగాహన కల్పించే ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి ఇంట్లోనూ ఒక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు నిపుణులు ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు.

## డ్రోన్ పెట్రోలింగ్

శాంతిభద్రతల పర్యవేక్షణలో టెక్నాలజీని విరివిగా వాడుకుని సత్ఫలితాలు సాధించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. పోలీసు గస్తీకి సమాంతరంగా డ్రోన్లను విరివిగా ఉపయోగించుకుని డ్రోన్ పెట్రోలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దానివల్ల పోలీసులకు గస్తీ ప్రక్రియ మరింత సులభతరమవ్వడమే కాకుండా సత్ఫలితాలు కూడా వస్తాయన్నారు. ఆర్టీజీఎస్‌లో డేటా లేక్ ఏర్పాటు ప్రక్రియలో భాగంగా జరుగుతున్న డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సీఎం సూచించారు.

## ఆర్టీసీ బస్సులన్నిటికీ జీపీఎస్ ఉండాలి

రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులన్నిటికీ జీపీఎస్ వ్యవస్థ ఉండాలని సీఎం సూచించారు. తద్వారా ప్రయాణీకులకు తాము ప్రయాణించాల్సిన బస్సు ఏ ప్రాంతంలో ఉంది, ఎక్కడ ఉంది, ఎంత సమయానికి వస్తుందనేది సులభంగా తెలిసిపోతుందని చెప్పారు. గూగుల్ సహకారం తీసుకుని ఈ వ్యవస్థను త్వరతిగతగిన ఏర్పాటు చేసుకోవాలన్నారు. పింఛన్ల పంపిణీకి జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ పెట్టి పర్యవేక్షించే అవకాశాన్ని పరిశీలిం చాలన్నారు.

## బెల్టు షాపులపై ఉక్కుపాదం

రాష్ట్రంలో బెల్టు షాపులపట్ల అధికారులు కఠినంగా ఉండాలని, వాటిని ఏమాత్రం ఉపేక్షించకూడదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో బెల్టుషాపులు నడుస్తున్నాయని ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. వీటిపైన అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. ఆయా బెల్టుషాపులకు ఎవరు, ఏ మద్యం షాపు నుంచి మద్యం సరఫరా చేశారనేదానిపై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

బెల్టుషాపులను అరికట్టాలన్నారు. ప్రజలకు ఉచిత ఇసుక సరఫరా మెరుగుపడుతోందని, అయితే అక్కడక్కడా ఇంకా కొన్ని సమస్యలు కనిపిస్తున్నాయని వాటిపైన కూడా దృష్టి పెట్టాలని కోరారు. ఆర్టీజీ సెక్రటరీ భాస్కర్ కాటంనేని మట్లాడుతూ డేటా లేక్, వాట్సాప్ గవర్నెన్స్ తదితర కార్యక్రమాలపై ఆర్టీజీఎస్ చేపడుతున్న ప్రగతి గురించి సీఎంకు వివరించారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సాధరణ పరిపాలన ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, సీఎం కార్యదర్శులు పీఎస్ ప్రద్యుమ్న, రవిచంద్ర, రాజమౌళి, ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



ఏపీ ముఖ్యమంత్రి సిపిఆర్‌ఓగా ఆలూరి రమేష్ నియామకం



30 సంవత్సరాల తర్వాత చంద్రబాబునాయుడు నివాసంలో (ఉండవల్లి) డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, చంద్రబాబు నాయుడుకలయిక

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 24, ఫిబ్రవరి 2025


## వేం నరేందర్ రెడ్డికి ఒక్క నిమిషం దొరకడం లేదా?

- సీఎం ఢిల్లీ పోతరో.. మోదీ కాళ్లు పట్టుకుంటారో.. మిర్చికి మాత్రం మద్ధతు ధర సాధించాలి
- కేసముద్రం మిర్చి యార్డును సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**మహబూబాబాద్:** ముఖ్యమంత్రి ఢిల్లీ పోతారా... ప్రధాని మోదీ కాళ్లు పట్టుకుంటారా... ఏం చేస్తారో మాకు సంబంధం లేదు. కానీ కచ్చితంగా రూ. 25 వేల మద్ధతు ధర సాధించాల్సిందే అని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా మిర్చి ధరలు తగ్గగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి లొల్లి లొల్లి చేశారని, ఇక్కడ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం ఒక మాట కూడా మాట్లాడడం లేదని విమర్శించారు.

సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత కేసముంద్రం మిర్చి యార్డును సందర్శించారు. కష్టాలను, ఇబ్బందులు, మిర్చి ధరల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడే మాట్లాడుతూ...ధరలు తగ్గి రాష్ట్రవ్యాప్తంగా మిర్చి రైతులంతా ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతేడాది క్వింటాలు మిర్చి ధర రూ.25 వేలు ఉండగా... అది ఈ సారి రూ. 11 వేలకు పడిపోయిందని తెలిపారు.

రైతులకు గిట్టుబాటు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఒక ఎకరా మిర్చి పంట సాగు చేయడానికి రూ. 2-3 లక్షలు ఖర్చవుతుందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే గిట్టుబాటు ధరను కల్పించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిర్చితో పాటు కూడా పసుపు కూడా గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు.



మహబూబాబాద్ - కేసముద్రం ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి ఎప్పుడూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చుట్టే ఉంటారని, ఓటుకు నోటు కేసులో కూడా ఒకరు ఏ1, మరొకరు ఏ3గా ఉన్నారని, అయినా కూడా మిర్చి రైతుల కష్టాలు సీఎంకు చెప్పడానికి వేం నరేందర్ రెడ్డికి ఒక్క నిమిషం దొరకడం లేదా అని ప్రశ్నించారు.

కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని చెప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని, దాంతో మహబూబాబాద్ ప్రాంతంలో 3 లక్షల ఎకరాలు ఎండిపోయాయని చెప్పారు. ఈ ఏడాది నీళ్లు విడుదల చేయాల్సిందేనని, లేదంటే రైతుల తరఫున తాము పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రకటించారు.

## మాలలను గ్రూప్-4లో చేర్చాలి

- ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు తగిన వాటాను ఇవ్వాలి
- అన్ని కులాలకు న్యాయం జరిగేలా శాస్త్రీయంగా వర్గీకరణ చేయాలి
- సమానత్వం, సామాజిక న్యాయం కోసం నిత్యం నిలబడుతాం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ

**సికింద్రాబాద్:** ఎస్సీ వర్గీకరణ ABCD అనే నాలుగు గ్రూప్ లుగా చేయాలని ప్రస్తుతం గ్రూప్ -3 లో నేతకాని, మహర్,మాల దాసరి, హోలీయ దాసరి, మిత్ అయ్యలవార్ మొదలగు కులాలను కొన సాగించి మాలలను గ్రూప్ - 4లో చేర్చాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు.

జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణలో శాస్త్రీయత, హేతుబద్ధత పూర్తిగా లోపించిందని, అందువల్లనే అన్ని కులాల్లో అసంతృప్తి నెలకొని ఉందని.. కనుక అందరికీ న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురావాలని మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.

సికింద్రాబాద్ డ్రీమ్ ల్యాండ్ గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణను మాలలు మినహా ఎస్సీలలో మిగితా 58 కులాలు కోరుతున్నాయని అన్నారు. లక్షల డప్పుల ఉద్యమ ప్రభావంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను ఆగమేఘాల మీద శాసనసభలో ఆమోదించిందని అన్నారు.అయితే జస్టిస్ షమీమ్ అక్తర్ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ఏ మాత్రం శాస్త్రీయత గానీ, హేతుబద్ధత గానీ పాటించలేదని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నివేదికను పూర్తిగా అధ్యయనం చేయకుండానే ఆమోదించిందని అన్నారు. మాదిగల జనాభాను పరిగణనలోకి తీసుకున్నా లేదా వెనుకబాటుతనం ఆధారంగా తీసుకున్నా 12% రిజర్వేషన్లు రావాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణ ప్రకారం మూడు గ్రూప్ లు చేస్తే ఒక గ్రూప్ లో వెనుకబాటుతనం మరొక గ్రూప్ లో జనాభా మరొక గ్రూప్ లో ఏ ఆధారం లేకుండానే రిజర్వేషన్లు కేటాయించి అశాస్త్రీయంగా వర్గీకరణ చేశారు. ఈ తప్పులను లోపాలను సవరించాలని అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చూడాలని అన్నారు. ముఖ్యమంత్రి మా విజ్ఞప్తి మేరకు కమిషన్ గడువు పొడగించారని ,అదే స్ఫూర్తితో అన్ని కులాల ఆకాంక్షల్ని పరిగణలోకి తీసుకుని న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని కేవలం మాదిగల కోసం మాత్రమే నడుపలేదని అన్ని కులాలకు రిజర్వేషన్ ఫలాలు లభించేలా చేయడమే మా లక్ష్యం అని అన్నారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదటి నుండి సామాజిక న్యాయానికి, సమానత్వానికి కట్టుబడి ఉందని దాని ప్రకారమే ఎస్సీ వర్గీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. గ్రూప్-1లో నుండి అభివృద్ధి చెందిన కులాలైన




మన్నె, పంబాలా కులాలను తొలగించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల కేటాయింపులు, కులాల కూర్పు నిర్దిష్టంగా, హేతుబద్ధంగా చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చేసేంత వరకు మాదిగ జాతి అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లోకి అన్ని విషయాలను వివరంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మనకు రావా ల్సిన న్యాయమైన వాటా కోసం మరో పోరాటాన్ని సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అధ్యక్షత వహించగా మాజీ పార్లమెంటు సభ్యులు వెంకటేష్ నేత, బిసినేత డా.పృథ్వీరాజ్ యాదవ్, సయ్యద్ ఇస్మాయిల్, హోలియా దాసరి రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్, సీనియర్ నాయకులు జానకి రామయ్య,వేల్పుల సూరన్న, ఇంజం వెంకటస్వామి, రాగటి సత్యం, బొర్ర బిక్షపతి మాదిగ, ఇటిక శ్రీకృష్ణ మాదిగ ,కళా నేతలు మిట్టపల్లి సురేందర్, మచ్చ దేవేందర్, రామంచ భరత్, హైదరాబాద్ జిల్లా నేతలు టీవి నరసింహా, డప్పు మల్లికార్జున్ మాదిగ, అజిత్ కళ్యాణ్ వాల్మీకి, VS రాజు, వెలుపుల విష్ణు మాదిగ,మునిరతి అరుణ్ మాదిగ, MSF జాతీయ అధికార ప్రతినిధి సోమశేఖర్ మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## పెదకాకాని విద్యుదాఘాతం ఘటనపై మంత్రి గొట్టిపాటి దిగ్భ్రాంతి



**అమరావతి,మహానాడు:**

గుంటూరు జిల్లా పెదకాకాని విద్యుదాఘాతం ఘటనపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చనిపోయిన నలుగురు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ప్రమాద ఘటన పై స్థానిక శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్రతో పాటు స్థానిక అధికారులతో కూడా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ మేరకు మంత్రి గొట్టిపాటి రవి హామీ ఇచ్చారు. కరెంట్‌కు సంబంధించిన పనులు చేసే టప్పుడు ప్రజలు జాగ్రత్త వహించాలి మంత్రి విజ్ఞప్తి చేశారు. ముందస్తుగా స్థానికంగా ఉండే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అధికారులకు సరైన సమయంలో సమాచారం అందించడం కారణంగా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.

## జగన్.. మంచి బాలుడిలా రోజూ స్కూలుకి(అసెంబ్లీ) రా

- జగన్ రెడ్డికి టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హితవు

**అమరావతి:** అసెంబ్లీలో జగన్ రెడ్డి లేకపోతే సందడే లేదు. అసలు అసెంబ్లీలోనే అడుగుపెట్టనని మొదట చెప్పాడు..ఈ రోజు వచ్చాడు.. ఇదంతా పిరికిపంద వ్యవహారం. పులివెందుల పులి మాట మీద నిలబడతాడని మొదల బడాయిలకు పోయారు. ఇప్పుడేమో 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే ఎమ్మెల్యే సభ్యత్వం పోతుందని భయపడ్డాడు.

ఉప ఎన్నిక వస్తే పులివెందులతో పాటు మొన్న వచ్చిన 11 సీట్లూ పోగొట్టుకుంటామని భయమొచ్చింది.ఒక్క రోజు సంతకం చేసి మళ్లీ 60 రోజులు ఎగ్గొట్టొద్దు..మంచి బాలుడిలా రోజూ స్కూలుకి రా. 18 సీట్లు వచ్చివుంటే ఆటోమేటిక్ గా ప్రతిపక్ష హోదా వచ్చేది. ఇప్పుడు జగన్ రెడ్డి కేవలం వైసీపీ ఫ్లోర్ లీడర్ మాత్రమే.. ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడికి ఎంత సమయం ఇస్తే, తనకు అంతే కావాలని పంతం పడతాడు. చట్టాలకు అతీతంగా దురాశ పనికిరాదు.

## ఎమ్మెల్యే చంద్రశేఖర్‌కు జగన్ అవమానం

- కండువాతో రాని ఎమ్మెల్యే చంద్రశేఖర్
- కండువా ఏదని ప్రశ్నించిన జగన్
- మర్చిపోయారనని శేఖర్ వివరణ
- మర్చిపోయావా? మార్చేందుకు సిద్ధమవుతున్నావా? అంటూ జగన్ అసహనం
- చంద్రశేఖర్ పార్టీ వీడతారన్న ప్రచారమే జగన్ అసహనానికి కారణమా?

**అమరావతి:** రాజకీయాల్లో అహంకారం ఎంతటి వినాశనానికైనా దారి తీస్తుందని చెప్పడానికి ఈ సంఘటనే నిదర్శనం. ఒకప్పుడు జగన్ వెన్నంటే నడిచిన తాటిపర్తి చంద్రశేఖర్, కండువా మర్చిపోవడం వల్ల అవమానభారంతో పార్టీని వీడే పరిస్థితి వచ్చింది.

సమావేశం జరుగుతోంది. ఎమ్మెల్యేలందరూ పార్టీ కండువాలు ధరించి ఉన్నారు. కానీ, తాటిపర్తి చంద్రశేఖర్ మాత్రం కండువా లేకుండా వచ్చారు. దీన్ని గమనించిన జగన్ అందరి ముందూ చంద్రశేఖర్‌ను నిల దీశారు. "అందరూ కండువా వేసుకుని వస్తే, మీరెందుకు వేసుకోలేదు?" అని ప్రశ్నించారు. చంద్రశేఖర్ తడబడుతూ, "కండువా మర్చిపోయాను" అని బదులిచ్చారు. కానీ, జగన్ శాంతించలేదు. "కండువా మర్చి పోయావా? మార్చడానికి సిద్ధంగా ఉన్నావా?" అని గద్దించారు.



జగన్ మాటలకు చంద్రశేఖర్ తీవ్ర అవమానానికి గురయ్యారు. ఏం మాట్లాడాలో తెలియక, అక్కడి నుంచి మౌనంగా వెళ్లిపోయారు. ఈ సంఘటనతో చంద్రశేఖర్ మనసు చివుక్కుమంది.

ఈ ఘటనపై రాజకీయ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. జగన్ తీరును కొందరు సమర్థిస్తే, మరికొందరు విమర్శించారు. ఒక చిన్న పొరపాటుకు ఇంతలా అవమానించడం సరికాదని, చంద్రశేఖర్‌ను బుజ్జగించి ఉండాల్సిందని అంటున్నారు.

## శాసన మండలి నుంచి వైసీపీ సభ్యుల వాకౌట్

- శాసన మండలి నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్
- ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యుల మధ్య వాగ్వివాదం

**అమరావతి:** శాసన మండలి నుండి వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. విజయనగరం జిల్లా గుర్లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సంభవించిన డయేరియా మరణాలపై పశ్నోత్తరాల సమయంలో సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఎన్ని మరణాలు జరిగాయి, చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియాపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని వైసీపీ సభ్యులు డిమాండ్ చేశారు. గతంలో తాను ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు లేనంతగా డయేరియా ప్రబలిందని బొత్స సత్య నారాయణ అన్నారు. గత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం కంటే ఐదు నెలల కాలంలో ఎందుకు తాగు నీటి వ్యవస్థలను మెయింటెన్ చేయలేకపోయారో చెప్పాలని అడిగారు.

బొత్స వ్యాఖ్యలకు ప్రతిగా మంత్రి అచ్చెన్నాయుడు కౌంటర్ ఇచ్చారు. గత ఐదేళ్లలో పంచాయితీలకు నిధులు ఎందుకు ఇవ్వలేదని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. డయేరియా భాదితులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలంటూనే నియోజకవర్గంలో పరిస్థితులపై బొత్స సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. బొత్స సత్యనారాయణ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ఆయనే చెప్పారని మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యానించారు. బొత్స ఆవేదన చూస్తుంటే ముచ్చటేస్తుందని మంత్రి సత్య కుమార్ అన్నారు. సత్యకుమార్ పైశాచిక ఆనందం



పొందుతున్నారని బొత్స పేర్కొన్నారు. బొత్స ఆవేదనపైనే తానే స్పందించానని, ఆ వ్యాఖ్యల్లో తప్పుంటే వెనక్కి తీసుకుంటానని మంత్రి సత్య కుమార్ వెల్లడించారు.

ప్రశ్నపై చర్చ ముగిసిందని మండలి ఛైర్మన్ ప్రకటించగా.. కొద్దిసేపు పోడియం ముందు వైసీపీ సభ్యులు ఆందోళన చేశారు. ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రాకపోవటంతో పాటు మంత్రి సమాధానాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ సభ్యులు కొద్దిసేపు వాకౌట్ చేశారు.

# చొక్కా పట్టుకుని నిలదీస్తాం..



- సభలో ప్రతిపక్షం ఉండకూడదనే కూటమి ప్రభుత్వ కుట్ర
- ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తామని భయపడుతున్నారు
- వైయస్ఆర్ సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడం దుర్మార్గం
- అసెంబ్లీ బయట వైయస్ఆర్ సీపీ నేతలు

**అమరావతి:** వైఎస్ఆర్ సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా, సభలోనే ప్రజల గొంతును వినిపించే ప్రతిపక్షంను లేకుండా చేయాలనే కుట్రతోనే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని వైయస్ఆర్ సీపీ నేతలు మండిపడ్డారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంను బహిష్కరించి, సభ నుంచి బాయ్ కాట్ చేసిన అనంతరం అసెంబ్లీ బయట మీడియాతో పలువురు నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష హోదా ఇస్తే, ఎక్కడ తమ పాలనలోని వైఫల్యాలను ఎత్తి చూపుతారనే భయంతోనే ప్రభుత్వం ఇటువంటి దుర్మార్గమైన విధానంకు పాల్పడుతోందని అన్నారు. ఎవరెవరు ఏమన్నారంటే...

### ప్రజల్లోకి వెళ్ళి పోరాటం చేస్తాం: మండలి నేత బొత్స

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి. ప్రజల వాణిని వినిపించేది, ప్రజల కష్టాలను ఎత్తి చూపేది ప్రతిపక్షం. అలాంటి ప్రతిపక్షంకు ఇవ్వాల్సిన హోదా, గౌరవం ఇవ్వకుండా ఏకపక్షంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. గవర్నర్ ప్రసంగంలో దీనిపై డిమాండ్ చేశాం. సభలో ఉన్నవి రెండే పక్షాలు. ఒకటి అధి కారంలో ఉన్న కూటమి పార్టీలు, మరొకటి ప్రతిపక్షంగా నిలుస్తున్న వైయస్ఆర్ సీపీ. కాబట్టే మమ్మల్ని ప్రతిపక్షంగా గుర్తించాలని కోరాం.

దానితో పాటు మిర్చి రైతులు పడుతున్న ఇబ్బందులు, వారి కష్టాలను గురించి ప్రశ్నించాం. వైయస్ జగన్ గారు గుంటూరు మిర్చియార్డ్ కు వెళ్ళిన తరువాతే ఈ ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించడం మొదలు పెట్టారు. అయినా నేటికీ మిర్చి కొనుగోళ్ళు చేయడం లేదు. మరోవైపు కేంద్రం స్పందించాలని, కొనుగోలు చేయాలని మాత్రమే అంటున్నారు. మార్క్ ఫేడ్ ద్వారా ఎందుకు మిర్చి కొనుగోళ్లు చేయడం లేదు? ఇటువంటి అంశాలపై మాట్లాడాలంటే మాకు ప్రతిపక్ష హోదా కావాలి. అప్పుడే మాకు సమయం వస్తుంది.

మిర్చి రైతులను కలిసిన మా నాయకుడిపై కేసులు పెట్టారు. కానీ మ్యూజికల్ నైట్ కోసం హంగూ ఆర్భాటంగా వెళ్ళిన వారిపై మాత్రం ఎటువంటి కేసులు లేవు. ఇటువంటి నిరంకుశ విధానాలను ప్రశ్నించాలంటే ప్రతిపక్షంగా మాకు సరైన సమయం ఇవ్వాలి. ప్రభుత్వం ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ అంటూ హామీలు ఇచ్చారు. నేటికీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారు. కొత్తగా పెట్టే బడ్జెట్ లోనూ మళ్ళీ కేటాయింపులు లేకుండా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వంను నిలదీస్తాం

### - ఏపీలో తాలిబన్ల పాలన సాగుతోంది: పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి

కూటమి ప్రభుత్వం ప్రతి సందర్భంలోనూ వైయస్ఆర్ సీపీని లక్ష్యంగా చేసుకుని పెద్ద ఎత్తున విష ప్రచారం చేస్తోంది. ప్రతిసారీ గత ప్రభుత్వంలో విధ్వంసం జరిగిందంటూ అవహేళన చేస్తోంది. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రజలకు వారేం చేస్తారో మాత్రం చెప్పడం లేదు. ప్రజల గళాన్ని వినిపిస్తుందనే వైయస్ఆర్ సీపీని ప్రతిపక్షంగా గుర్తించడం లేదు. మా నాయకుడు వైయస్ జగన్ సభలో మాట్లాడేం దుకు ప్రతిపక్ష నేతగా అవకాశం కల్పించాలి. ఇప్పటికే దీనిపై కోర్ట్‌లో కూడా కేసు వేశాం. వైయస్ఆర్సీపీని ప్రతిపక్షంగా గుర్తించాలని కూడా గవర్నర్‌ని కూడా కోరాం. అయినా కూడా ప్రభుత్వం దీనిపై స్పందించక పోవడంతో నిరసన వ్యక్తం చేసి, సభ నుంచి బాయికాట్ చేశాం. దేశంలో ఎక్కడైనా సరే ప్రతిపక్షానికే పీఏసీ ఛైర్మన్ పదవిని ఇస్తున్నారు.

వైయస్ఆర్ సీపీ ప్రభుత్వంలోనూ పీఏసీ ఛైర్మన్ పదవిని ప్రతిపక్షంకు ఇచ్చాం. గతంలో ఒకే శాసన సభ్యుడు ఉన్న కాంగ్రెస్ పార్టీకి పీఏసీ ఛైర్మన్ ఇచ్చారు. కానీ కేవలం ఏపీలోని తెలుగుదేశం పార్టీ మాత్రం ప్రతిపక్షం అనేదే లేకుండా పాలన చేయాలని భావిస్తోంది. ప్రపంచంలో ఒక్క ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ పాలన లోనే కేవలం అధికార పక్షం మాత్రమే పనిచేస్తుంది. ఇప్పుడు మనదేశంలో ప్రతిపక్షం లేకుండా తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ లో తాలిబన్ పాలన సాగిస్తోంది.

### - మీడియా సంస్థలపై నిషేదం దారుణం: ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్

కూటమి ప్రభుత్వ నిరంకుశపాలనకు పరాకాష్ట నాలుగు ముఖ్యమైన మీడియా సంస్థలను నిషేదించడం. ఈ దేశ చరిత్రలోనే నోటీస్ ఇవ్వకుండా నాలుగు చానెళ్ళను బహిష్కరించిన ఘటనలు ఎప్పుడూ లేవు. కూటమి దుర్మార్గ పాలనను ఎక్కడ ప్రజలకు మీడియా వివరిస్తుందోననే భయంతోనే చానెల్స్ ను బహిష్కరించారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి.

### దేశంలో ఎక్కడా ప్రతిపక్షం లేని రాష్ట్రం లేదు: ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోంది. సభలో ఉన్న మూడు పార్టీలు అధికారపక్షంగానే ఉన్నాయి. మిగిలిన నాలుగో పార్టీగా ఉన్న వైయస్ఆర్ సీపీకి ఎందుకు ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదు. దేశంలో ఎక్కడా ప్రతిపక్షం లేని రాష్ట్రం లేదు. ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే ప్రతిపక్షం లేకుండా పాలన సాగుతోంది. గతంలో ఢిల్లీలో కేవలం ముగ్గురు బీజేపీ తరుపున ఎమ్మెల్యేలు ఎన్నికైన నేపథ్యంలో ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా కల్పించారు. ఏపీలో మాత్రం ఇందుకు నిరాకరిస్తున్నారంటే కూటమి పాలనలో జరుగుతున్న అక్రమాలను ప్రతిపక్షంగా ఎక్కడ సభలో నిలదీస్తారోననే భయంతోనే ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదు.

అలాగే ప్రజలపై ఏకంగా రూ.15వేల కోట్ల విద్యుత్ భారం మోపారు. రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచారు. రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదు. మిర్చిరైతు రేటు లేక కుదేలువుతున్నారు. నిత్యావసర సరుకుల ధరలు అరవై శాతం మేర పెరిగాయి. వీటన్నింటి మీద సభలో ప్రభుత్వాన్ని నిలదీస్తారనే ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదు.

ప్రతిపక్ష హోదాపై కోర్ట్‌లో వేసిన పిటిషన్‌కు స్పీకర్ నుంచి కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయకపోవడం దారుణం.ఇప్పుడు తొమ్మిది నెలల్లోనే ఏకంగా రూ. 1.19 లక్షల కోట్లు అప్పులు తెచ్చిన సీఎం చంద్రబాబుకు అప్పు రత్న కన్నా ఇంకా గొప్ప బిరుదు ఏం ఇవ్వాలో పవన్ కళ్యాణ్ చెప్పాలి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

4

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 24, ఫిబ్రవరి 2025 ||

# ఎవడా వెంకట్‌రెడ్డి?

- ఎవడ్రా మీకు చెప్పింది గ్లాసులు పీకమని?
- నీరా కేఫ్ వద్ద మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం నేతల ఆందోళన




**హైదరాబాద్:** వందల మంది గౌడన్నలను జైళ్లలో పెట్టే పరిస్థితులు వచ్చాయి. ఆనాటి ప్రభుత్వంలో గౌడన్నలు కాలర్ ఎగరేసుకుని బతికారు. ఈ నీరా కేఫ్ మాది అని గుండెలు చరుసుకున్నారు. కేసీఆర్ తన ముందుచూపు ఆలోచనతో దేశంలో ఎక్కడా లేని విధంగా నీరా కేఫ్‌ను తీసుకొచ్చారు. కుల వృత్తులను పునరుద్ధరించారు.

కేసీఆర్ ఆలోచన మేరకు, ఆయన ఆర్థిక ప్రోత్సాహంతో మేము ఎన్నో కష్టాలుపడి నీరా కేఫ్‌ను నిర్మించుకున్నాం. బోర్డులు పీకేశారు, గౌడన్నలు చెట్లు ఎక్కే ప్రతిమలు పీకేశారు. ఇవాళ వినోద్ గౌడ్ అనే వ్యక్తికి ఇచ్చామని చెబుతున్న ఎక్సైజ్‌శాఖ.. అవన్నీ మేము అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన అనుమతులేగా? నేను టూరిజం మంత్రిగా, ఎక్సైజ్ మంత్రిగా పనిచేసిన కాబట్టే.. ఈ ల్యాండ్‌ను రెండింటికి ఉపయోగించుకున్నాం. మేము నిర్మించుకున్న ఈ ఆత్మగౌరవ పతాకను అన్ని రాష్ట్రాల వాళ్లు వచ్చి చూసి వెళ్లారు, మెచ్చుకున్నారు. కల్లు ద్వారా వైన్ తయారు చేసే విధానాన్ని మా గౌడన్నలు కనుగొన్నారు. మీకు ఈ కుల వృత్తి ఒక్కటే తెలుసునని గుర్తించిన నాటి సీఎం కేసీఆర్ మద్యం షాపుల్లో 15శాతం రిజర్వేషన్ అమలు చేశారు. ఈ నీరా కేఫ్‌లో నీరా బై ప్రొడక్ట్? తీసుకొచ్చాం. తాటిబెల్లం, ఈత బెల్లం ఉత్పత్తులను వెలుగులోకి తీసుకొచ్చాం.

మంచి ఔషధ గుణం ఉన్న నీరాకు నాటి సీఎం కేసీఆర్ ప్రాణం పోశారు. ఈ నీరా కేఫ్‌కు వచ్చే గౌడన్నలకు మీటింగ్‌లు ఏర్పాటు చేసుకునేందుకు పైన హాల్ నిర్మించాం. నెల క్రితమే శంకర్‌రెడ్డి అనే వ్యక్తికి టూరిజం వాళ్లే ఈ కేఫ్ మొత్తం గుంపగుత్తగా ఇచ్చేశారు. గతంలో బీసీ కార్పొరేషన్ ద్వారా హ్యాండోవర్ చేసుకుంటామని జీఓ ఇచ్చారు.. ఆ పని మొదలు పెట్టకుండా శంకర్‌రెడ్డి అనే వ్యక్తికి మొత్తం దారాదత్తం చేశారు. మేము మురుగునీరు వాసన రాకుండా అందమైన అద్దాలతో, సెంట్రల్ ఏసీతో కేఫ్‌ను నిర్మించాం. ఆ అద్దాలు మొత్తం తీసేశారు. లోపలికి వాసన వస్తే.. నీరా కేఫ్‌లోకి ఎవ్వరూ రాకుండా ఉంటారనే దురాలోచన వారిది. ఇది దుర్మార్గులు, శాడిస్టులు, చరిత్ర హీనుల పని.

ఎవరికి వచ్చింది ఈ ఆలోచన.. ఎంత ధైర్యం ఉంటే ఇలా చేస్తారు ఎవడాడు? బిడ్డా మేము ఊదితే.. కొట్టుకపోతారు మీరంతా. ఎవడ్రా మీకు చెప్పింది గ్లాసులు పీకమని? కొత్త నీరా కేంద్రాలు ఏర్పాటు చేస్తారనుకుంటే.. ఉన్నదాన్ని ఊడగొడ్తరా? నీరా చరిత్రను తుడిపేసే కుట్ర చేస్తున్నారా?

నార్కోటిక్ డ్రగ్స్? పేరుతో గౌడన్నలు వేధిస్తున్నారు. వందశాతం జనాభా తాగే పాలపై దృష్టిపెట్టకుండా.. కేవలం రెండుశాతం ప్రజలు తాగే కల్లుపైనే దృష్టిపెట్టి.. కల్తి కల్లు పేరుతో వేధిస్తున్నారు. నీరా కేఫ్‌లో టూరిజంశాఖకు ఎలాంటి అధికారం లేదు. ఇది మొత్తం బీసీ సంక్షేమశాఖ డబ్బు.. ప్రభుత్వం కార్పొరేషన్ నుంచి కట్టిన బిల్డింగ్. ల్యాండ్ మాత్రమే టూరిజం శాఖది. ఇక్కడ మెయింటనెన్స్? కోసమే వారికి ఇచ్చాం.

మా పొన్నం ప్రభాకర్‌గౌడ్, మహేశ్‌కుమార్‌గౌడ్, ముఖ్యమంత్రి కానీ.. మీకు కుల వృత్తులపై గౌరవం ఉంటే.. మీరు ఇచ్చిన హామీని నెరవేర్చాలి. జనగామకు సర్వాయి పాపన్నగౌడ్ పేరు పెడతామన్నారు చేయలేదు. ట్యాంక్‌బండ్ విగ్రహం పెట్టమని చెప్పినం చెయ్యలేదు. 500 కోట్ల భవనం ఇస్తే.. దాన్ని వదిలేశారు.

కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కిశోర్‌గౌడ్, గౌడ, కల్లుగీత సంఘాల నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వెంకటనర్సయ్య, అంబాల నారాయణగౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్, కల్లుగీత కార్మిక సంఘాల జేఏసీ నుంచి అయిలి వెంకన్న, సాయిలు గౌడ్, నాగభూషణం గౌడ్, గౌడ విద్యార్థి సంఘం నుంచి శ్రీకాంత్‌గౌడ్, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు యాదయ్య గౌడ్, గౌడ అఫిషియల్స్ నుంచి డాక్టర్ బండి సాయన్న, బిజినెస్ నెట్‌వర్క్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, ఇతర నేతలు రామ్మోహన్‌గౌడ్, మానసగౌడ్, బీఆర్ఎస్వీ నేతలు రమేశ్‌గౌడ్, పంజాబ్ హర్యానా రాష్ట్రాల గౌడ సంఘం అధ్యక్షుడు మోహన్‌సింగ్ ఆల్వాలియా తదితర నేతలు పాల్గొన్నారు.

# గవర్నర్ ప్రసంగమంతా అబద్ధాలమయం

- ఒక్క వాస్తవం చెప్పని కూటమి ప్రభుత్వం
- మా 11 మందికి 164 మంది సమాధానం చెప్పలేరా?
- పవన్‌కళ్యాణ్‌కు రాజ్యాంగం గురించి ఏం తెలుసు?
- పీఏసీ చైర్మన్ పదవి జనసేన ఎలా తీసుకుందో చెప్పాలి
- వైయస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు చంద్రశేఖర్, విరూపాక్షి ధ్వజం

**తాడేపల్లి:** గవర్నర్ ప్రసంగమంతా అబద్ధాలమయం అని, ఒక్క వాస్తవం కూడా కూటమి ప్రభుత్వం చెప్పలేదని వైయస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు తాటిపర్తి చంద్రశేఖర్, బూసినె విరూపాక్షి ృధ్వజమెత్తారు. గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా పథకాల అమలు ప్రస్తావన లేదన్న వారు.. 'ఆత్మస్తుతి. పరనింద'లా ఆ ప్రసంగం కొనసాగిందని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్న విషయం గవర్నర్ ప్రసంగంలో అదే తేటతెల్లమైందని వెల్లడించారు.

ఇంకా 9 నెలల పాలనతో ఘోరంగా విఫలమైన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, ప్రజా సమస్యలపై మా పార్టీ ప్రశ్నిస్తే సమాధానం చెప్పుకునే ధైర్యం లేకనే వైయస్సార్‌సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి జంకుతోందని ఎమ్మెల్యేలు చంద్రశేఖర్, విరూపాక్షి ఆక్షేపించారు. రాజ్యాంగం పట్ల, కోర్టుల పట్ల ఈ ప్రభుత్వానికి గౌరవం లేదని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వారు చెప్పారు. అసెంబ్లీలో ప్రజా పద్దుల సంఘం (పీఏసీ) చైర్మన్ పదవి విపక్షానికి ఇవ్వడం సంప్రదాయమని, కానీ టీడీపీ కూటమి ప్రభుత్వం దాన్ని కూడా కాలరాసిందని చంద్రశేఖర్, విరూపాక్షి గుర్తు చేశారు. అధికారంలో భాగస్వామ్యం వృస్తున్న జనసేనకు ఆ పదవి ఎలా ఇచ్చారని వారు నిలదీశారు. గవర్నర్ ప్రసంగం మొత్తం ఆత్మస్తుతి, పరనింద అనేలా ఉంది తప్ప, రాష్ట్ర ప్రజలకు ఊరటనిచ్చే అంశం ఏ ఒక్కటీ లేదు. హామీల అమలు, ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి ఇప్పటికీ స్పష్టత ఉన్నట్టు కనిపించడం లేదు. ప్రతి మంగళవారం అప్పులు చేస్తూనే, 9 నెలల్లోనే రాష్ట్రం అప్పులు రూ. 1.30 లక్షల కోట్లకు దాటించి, తలసరి ఆదాయం 2047 నాటికి రూ.58 లక్షలు చేస్తానని ఇంకా పిట్టలదొర కబుర్లు చెబుతున్నాడు. ఈ ఏడాదికి సంబంధించి ప్రణాళిక లేని చంద్రబాబు, 2047 విజన్ గురించి కాకమ్మ కబుర్లు చెబుతున్నాడు.




ప్రతిపక్ష హోదా గురించి డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. వచ్చిన ఓట్లను బట్టి ప్రతిపక్ష హోదా కావాలంటే జర్మనీకి వెళ్లాలంటూ హేళనగా మాట్లాడుతున్నారు. అసలు కూటమి ప్రభుత్వం ఏ తప్పు చేయకపోతే, 11 మందిని ఎదుర్కొనే సత్తా ఉంటే వైయస్సార్‌సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి ఎందుకంత భయం?.

దళిత ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాడుతున్న నాపై తప్పుడు వార్తలు రాస్తున్నారు. నా మెడలో కండువా జారి పడిపోతే దానికి విపరీత అర్థాలు తీస్తున్నారు. దళితులంటే టీడీపీకి అంత చిన్నచూపు దేనికి? మా నాయకులు నన్ను పక్కన కూర్చోబెట్టుకుంటారు. టీడీపీలో దళిత ఎమ్మెల్యేలకు ఆ గౌరవం ఉందా?.

# కదం తొక్కిన కలం కార్మికులు

- కలెక్టరేట్ల వద్ద నిరసన ప్రదర్శనలు
- కలెక్టర్లకు వినతి పత్రాలు
- హైదరాబాద్‌లో సమాచార భవన్ ఎదుట నిరసన
- కమీషనర్‌కు వినతి పత్రం ఇచ్చిన రాష్ట్ర నాయకులు

**హైదరాబాద్:** దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. సోమవారం అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు నిర్వహించి కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆయా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాల వద్ద జర్నలిస్టుల నిరసన కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ నాయకులు ఆయా జిల్లాల కలెక్టర్లకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు సమర్పించారు. రాష్ట్రవ్యాపిత ఆందోళనలో భాగంగా హైదరాబాద్‌లోని మాసబ్



ట్యాంక్‌లో గల రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్)వద్ద జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకుండా అన్యాయం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు తీర్పు సాకుతో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం,కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇంత వరకు ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడం దుర్మార్గమని అన్నారు. జర్నలిస్టుల పట్ల గత ప్రభుత్వ మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా



చిన్న చూపు చూడకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రధానంగా ఇళ్ల స్థలాలు, కొత్త అక్రెడిటేషన్ కార్డులు, చిన్న, మధ్య తరహా పత్రికలకు ఎంపానెల్మెంట్ తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవ పున్నయ్య మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్న లిస్టులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని, హెల్త్ కార్డులు లేక, వైద్య సదుపాయాలు అందక రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఐదు వందల మంది జర్నలిస్టులు చనిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వెంటనే ప్రత్యామ్నాయ మార్గాల్లో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఆరోగ్య భీమా పథకం, పెన్షన్ స్కీం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సమాచార పౌరసంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ప్రతినిధి బృందం సచివా లయంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ ఎస్. హరీష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించి సమస్యలను వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, గుడిగ రఘు, కార్యదర్శులు ఎస్ కే సలీమా, కార్యవర్గ సభ్యులు కె. పాండురంగారావు, పి.నాగవాణి, మణిమాల,నాయకులు యర్రమిల్లి రామారావు, శ్రీనివాస్ గౌడ్,రవికుమార్, సీహెచ్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏపీ

## ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలి : సి.ఎస్.విజయానంద్



**అమరావతి:** రాష్ట్రాన్ని గంజాయి,డ్రగ్సు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సంబంధిత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు పూర్తి సమన్వయంతో పని చేయాల్సిన ఆవశ్యకత ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సూచించారు. సోమవారం నార్కో కోఆర్డినేషన్ కు సంబంధించి మొదటి రాష్ట్ర స్థాయి సమావేశం రాష్ట్ర సచివాలయంలో ఆయన అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, సంబంధిత ఏజెన్సీలు సమన్వయంతో పనిచేసి రాష్ట్రాన్ని గంజాయి,డగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేదుంకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈలక్ష్యంతోనే గత నవంబరు నుండి రాష్ట్రంలో ప్రత్యేకంగా ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూపు ఫర్ లా ఎన్ఫోర్సుమెంట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు

గంజాయి,డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి సరిహద్దు రాష్ట్రాలతో కూడా ఎప్పటి కప్పుడు సమన్వయం చేసుకుంటూ వీటిని పూర్తిగా నిర్మూలించే విధంగా ప్రతి విభాగం కృషి చేయాల్సిన అవసరం ఉందని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.

గంజాయి,డ్రగ్స్ కు బానిసలైన వారిలో మార్పు తెచ్చేందుకు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు(డీ అడిక్షన్ కేంద్రాలను)పూర్తి స్థాయిలో మరింత బలోపేతం చేయాలని సిఎస్ విజయానంద్ సంబంధిత శాఖల అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి మూడు మాసాలకు ఒకసారి రాష్ట్ర స్థాయి కమిటీ సమవేశాన్ని నిర్వహించి సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా జిల్లా స్థాయిలో కూడా జిల్లా కలక్టర్ల అధ్యక్షతన గల జిల్లా నార్కో కమిటీల సమావేశాలను కూడా క్రమం తప్పక నిర్వహించాలని ఆదేసించారు.

ఈసమావేశానికి వర్చువల్‌గా పాల్గొన్న డిజిపి హరీశ్ కుమార్ గుప్త మాట్లాడుతూ. రాష్ట్రంలో గంజాయి సాగు చాలా వరకూ తగ్గిందని అయితే ఒడిస్సా తదితర రాష్ట్రాల నుండి ఎపి మీదగా గంజాయి రవాణా అవుతోందని దానిని నివారించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. గంజాయి,డ్రగ్స్ సరఫరా,రవాణా చేసే అంతర్ రాష్ట్ర గ్యాంగులకు సంబంధించిన డేటా బేస్ ను సిద్ధం చేసి వివిధ విభాగాల సమన్వయంతో వాటి రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు.

ఇందుకు రైల్వే,రవాణా,పోస్టల్ తదితర విభాగాల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. అంతేగాక గంజాయి,డ్రగ్స్ కేసుల్లో పట్టుబడిన నిందుతులకు సంబంధించిన చాలా కేసులు కోర్టుల్లో పెండింగ్ లో ఉన్నాయని ఆయా కేసులను సకాలంలో పరిష్కరించ గలిగితే ఈఅక్రమాలకు పాల్పడే వారిలో భయం ఏర్పడుతుందని చెప్పారు. అంతకు ముందు ఈగల్ ఐజిపి మరియు స్టేట్ ఎన్కార్డు కన్వీనర్ ఎ.రవికృష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ రాష్ట్రంలో 2024లో జిల్లా స్థాయిలో 56 ఎన్కార్డు సమావేశాలను, 2025లో ఇప్పటవరకూ 2 సమావేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. గంజాయి,ఇతర మత్తు పదార్థాల రవాణా,సేవణం నియంత్రణకు 26 జిల్లాల్లో జిల్లా నార్కోటిక్స్ కంట్రోల్ సెల్స్ పని చేస్తున్నాయని వివరించారు. అంతేగాక ఈగల్ 1972 టోల్ ఫ్రీ నంబరుతో పని చేస్తోందని చెప్పారు. ఈగల్,ఆర్టీజిఎస్,ఎపి డ్రోన్ కార్పొరేషన్, ఎక్సైజ్, జైళ్ళ శాఖలతో ప్రత్యేకంగా యాంటీ డ్రగ్స్ మరియు గంజాయి నిర్మూలన కమిటీను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. కాంప్రహెన్సివ్ డ్రగ్ అఫెండర్స్ కు సంబంధించిన డేటా బేస్ ను కూడా సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. కాగా 2024లో గంజాయి,డ్రగ్స్‌కు సంబంధించి ఆకస్మిక తనిఖీలు చేపట్టి 1820 కేసులను నమోదు చేసి 53వేల 97 కిలోల గంజాయిని, 815 వాహనాలను స్వాధీనం చేసుకుని 5వేల 45 మంది నిందుతులను అరెస్టు చేసినట్టు రవికృష్ణ వివరించారు. 45 మంది నిందుతులకు శిక్షలు పడేలా చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా గంజాయి సాగుకు సంబంధించి అల్లూరి సీతారామరాజు జిల్లాలో 7 మండలాల్లో 375 గ్రామాల్లో హాట్ స్పాట్లను గుర్తించి డ్రోన్ల సాయంతో నిరంతర పర్యవేక్షణ చేసి 85 ఎకరాల్లో గంజాయి సాగును నిర్మించినట్టు పేర్కొన్నారు. గంజాయి సాగు చేయకుండా గిరిజన ప్రజలు ప్రత్యామ్నాయ పంటలు చేపట్టేలా 22 రకాల పంటలకు సంబంధించి 46 లక్షల 82వేల 882 వివిధ రకాల మొక్కలను పంపిణీ చేశామని చెప్పారు. అంతేగాక గంజాయి, మత్తు పదార్థాల సేవణం చేయరాదని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలలు,ఇతర కమ్యునిటీలకు 12వేల 163 అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్టు ఐజి రవికృష్ణ వివరించారు. అదే విధంగా వివిధ విద్యా సంస్థల్లో ఈగల్ క్లబ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ,మరియు స్వచ్ఛంధ సంస్థల భాగస్వామ్యంతో 44 డ్రగ్ డీ అడిక్షన్ కేంద్రాలను నిర్వహించడం జరుగుతోందని చెప్పారు.

ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ కమీషనర్ నిశాంత్ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యంటి.కృష్ణ బాబు, ఎన్సిపి,డిఆర్ఐ, ఇడి,రైల్వే, పోస్టల్, కోస్టుగార్డు తదితర కేంద్ర ప్రభుత్వ విభాలకు చెందిన అధికారులు,పోలీస్ సహా రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు చెందిన అదికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

# పవన్ రాజీనామా చేసి, విపక్ష నేతగా మారండి

- గవర్నర్ ప్రసంగంలో పచ్చి అబద్ధాలు చెప్పించారు
- హామీల అమలుపై ఎక్కడా స్పష్టత లేదు
- వైయస్ఆర్ సీపీకి ప్రతిపక్ష హోదా ఇచ్చేందుకు భయపడుతున్నారు
- మాజీ మంత్రి ఆర్కే రోజా ఆగ్రహం



**తాడేపల్లి:** బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ప్రసంగంలో కూటమి ప్రభుత్వం పచ్చి అబద్ధాలను చెప్పించిందని మాజీ మంత్రి ఆర్కే రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఈ అయిదేళ్ళలో హామీల అమలు ఎలా చేస్తారో చెప్పకుండా విజన్ 2047 గురించి గవర్నర్ ప్రసంగంలో మాట్లాడించడం అర్థరహితమని అన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడ అసెంబ్లీ సాక్షిగా ఎండగడతారోననే భయంతోనే వైయస్ఆర్సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా నిరాకరిస్తున్నారని ధ్వజమెత్తారు.

గవర్నర్ ప్రసంగంలో మద్యం రేట్లు పెంచం అని చెప్పించారు. ఇటీవలే మద్యం రేట్లను ఎలా పెంచారో పత్రికల్లో వచ్చిన కథనాలు చూస్తే తెలుస్తుంది. ప్రతి బాటిల్‌పై రూ.10 లకు పైగా పెంచారు. మేం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను పెంచం అని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. నేడు తొమ్మిదినెలల కాలంలోనే ఏకంగా రూ.15వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం ప్రజలపై మోపారు. గవర్నర్ ప్రసంగంలో మాత్రం విద్యుత్ చార్జీల భారం లేదని చెప్పించడం చంద్రబాబు అబద్ధాలకు పరాకాష్ట.

ఇళ్ళలోని మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్నారు, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, తల్లికివందనం వంటి హామీలపై గవర్నర్ ప్రసంగంలో ఎటువంటి క్లారిటీ ఇవ్వలేదు. నిరుద్యోగులుకు భృతి ఇస్తామని, కొత్త ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వీటిని అమలు చేయకుండా ఇప్పటికే పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులు, వాలంటీర్లను తొలగించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ఏదో చేస్తారని ఆశించిన ఉద్యోగస్తులకు ఐఆర్, డీఏ, పీఆర్సీల అమలు ప్రసక్తే లేదు. అన్ని వర్గాలను మోసం చేయడం అలవాటైన చంద్రబాబును నమ్మిన వారిని చూస్తే జాలి కలుగుతోంది. వైయస్ జగన్ మనస్సున నాయకుడు. ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమలు చేసే నేత.

## ప్రతిపక్ష హోదాపై పవన్ వ్యాఖ్యలు అర్థరహితం

ప్రతిపక్ష హోదా ఇవ్వడం వల్ల సభలో ఎక్కువ సమయం కేటాయిస్తారు, ప్రజాసమస్యలపై ఎక్కువ సేపు మాట్లాడే అవకాశం ఉంటుందని వైయస్ జగన్ ఈ హోదా అడుగుతున్నారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అర్థంలేకుండా మాట్లాడారు. ఎక్కడో జర్మనీ గురించి మాట్లాడుతున్నారు. ఎక్కువ సీట్లు వచ్చిన జనసేనకు ప్రతిపక్ష హోదా వస్తుందని అంటున్నారు. పవన్ కళ్యాణ్ వెంటనే తన డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా చేసి ప్రతిపక్ష నాయకుడుగా ఈ ప్రభుత్వాన్ని, సీఎం చంద్రబాబు చేసే తప్పులను నిలదీయాలని కోరుతున్నాం.

ఆ పనిమాత్రం చేయలేరు. చంద్రబాబుకు కష్టం వస్తే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారు, రోడ్డు మీద పడుకుంటారు. ఈ రాష్ట్రంలో ఆడపిల్లలకు రక్షణ లేకపోయినా, విద్యార్థులు తమకు న్యాయం చేయాలని రోడ్ల మీదికి వచ్చినా తనకేమీ పట్టనట్లు ఆసుపత్రిలో పడుకుంటారు. గ్రూప్ -2 అభ్యర్థుల ఆవేదనను అర్థం చేసుకోకుండా మాజీ సీఎం వైయస్ జగన్ గారిపైన బుదరచల్లే ప్రయత్నం చేస్తున్నారు. పదకొండు సీట్లు ఉన్న వైయస్ఆర్సీపీకి ప్రతిపక్ష హోదా ఇచ్చేందుకు ఎందుకు భయపడుతున్నారు. హుందాతనం గురించి పవన్ కళ్యాణ మాట్లాడటం హాస్యాస్పదం. తన స్వలాభం కోసం ప్రజలను గాలికి వదిలేశారు. పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్ర ప్రజలకు, తనను నమ్మి ఓట్లు వేసిన వారికి ఈ తొమ్మిది నెలల్లో ఏం చేశారు? నోటికి వచ్చినట్లు వైయస్ జగన్ గారిపైన అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు. అసెంబ్లీ నిర్వహించేంది చంద్రబాబు, పవన్ సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటుంటే వినడానికి కాదు.

ప్రభుత్వ అవినీతిని ఎత్తిచూసే పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అనేది ఈ దేశంలో ఏ రాష్ట్రంలో అయినా ప్రతిపక్ష ఎమ్మెల్యేకు ఇస్తారు. కానీ ఏపీలో మాత్రం తమ అవినీతి బయటకు రాకుండా ఉండేందుకు అధికారపక్షమే పీఏసీ చైర్మన్ పదవిని తమ ఎమ్మెల్యేకు ఇచ్చుకుంది. దేశంలో తాలిబన్ల పాలనలోనే ఇలా ప్రతిపక్షం అనేది లేకుండా చేసి పాలిస్తున్నారు. ఇప్పుడు ఏపీలో కూడా చంద్రబాబు తాలిబన్ల మాదిరిగా పాలన చేస్తున్నారు.

అసెంబ్లీలో వారికి భజన చేసే ఎల్లో మీడియా తప్ప, మిగినలి నాలుగు చానెళ్ళను రానివ్వకుండా అడ్డుకోవడం దుర్మార్గం. మీడియా మీద రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. అసలు ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేసే తప్పులను ఎవరూ ఎత్తి చూపించ కూడదనేదే వీరి ఉద్దేశం.

గ్రూప్-2 అభ్యర్థులు కూటమి పార్టీలను నమ్మి ఓట్లేసి నందుకు మా చెప్పులతో మా చెంపలను వాయించుకుంటున్నామని మీడియా ముందు తమ నిరసనను తెలియచేశారు. ఇదే సమయంలో మంత్రి నారా లోకేష్ విదేశాల్లో కూలింగ్ గ్లాస్‌లు పెట్టుకుని, క్రికెట్ మ్యాచ్ చూస్తూ కాలక్షేపం చేశారు.

# జనాలు ఛీ కొడుతున్నా మారని జగన్ తీరు!

- అనర్హత వేటు తప్పించుకునేందుకే సభకు..
- జగన్‌కి ప్రజా శ్రేయస్సు కన్నా.. పదవులే ముఖ్యం
- దమ్ముంటే రేపటి నుంచి అసెంబ్లీ కి వెళ్ళాలి
- లేకుంటే సభ్యత్వాలకు రాజీనామా చేయాలి
- పసలేని గవర్నర్ ప్రసంగం
- ఏపీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి విమర్శ

**విజయవాడ, మహానాడు:** జనాలు ఛీ కొడుతున్నా వైసీపీ అధ్యక్షుడు జగన్ తీరు మాత్రం మారలేదు. 11 మంది ఎమ్మెల్యేలతో కలిసి 11 నిమిషాలు ఉండటానికా అసెంబ్లీకి వచ్చింది? ప్రజా సమస్యల కన్నా మీకు ప్రతిపక్ష హోదానే ముఖ్యమా? అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆమె సోమవారం సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. సభ్యత్వాలు రద్దవుతాయనే భయంతో అటెండెన్స్ కోసం వెళ్ళా? కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడానికి మీకు ప్రతిపక్ష హోదానే కావాలా? ప్రజల శ్రేయస్సు కంటే.. మీకు పదవులే ముఖ్యమని అసెంబ్లీ సాక్షిగా నిరూ పించుకున్నారు. వైసీపీ సభ్యులకు పదవులు ముఖ్యం కాదు అనుకుంటే.. ప్రజాసమస్యల మీద చిత్తశుద్ధి ఉంటే .. మంగళవారం నుంచి అసెంబ్లీకి వెళ్ళాలని కోరుతున్నాం అని షర్మిలా వ్యాఖ్యానించారు. సభకు వెళ్ళే దమ్ము లేకపోతే తక్షణం పదవులకు రాజీనామాలు చేయాలని మరోసారి డిమాండ్ చేస్తున్నాం అని ఆమె అన్నారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే...



గవర్నర్ ప్రసంగంలో పసలేదు. దిశా-నిర్దేశం అంతకన్నా లేదు. అన్ని అర్ధసత్యాలు, పూర్తి అబద్ధాలు. సూపర్ సిక్స్ హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన లేదు. సంక్షేమం, పునరుజ్జీవనం అంటున్నారే కానీ ఎప్పటి నుంచి అమలు చేస్తారో క్లారిటీ లేదు. ఇచ్చిన గ్యాస్ సిలిండర్ తప్పా మిగతా 5 హామీలపై స్పష్టత లేదు. మనుషులు, వనరులు, చేపలు అంటూ సామెతలు చెప్పారు తప్పిస్తే.. బాబు విజన్ 2047కి దమ్ము లేదు. ఎనిమిది నెలల పాలన కాలయాపన తప్పా ఎక్కడా కమిటిమెంట్ కనిపించలేదు. హామీల అమలు కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు గవర్నర్ ప్రసంగం తీవ్ర నిరాశను మిగిల్చింది.

రూ.6.5లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి ఎక్కడొచ్చాయి? నాలుగు లక్షల ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఎవరికిచ్చారు? తొలి సంతకం పెట్టిన డీఎస్సీకి అసలు నోటిఫికేషన్ అయినా ఇచ్చారా? ఆరోగ్య శ్రీ బకాయిలు ఎప్పుడు చెల్లించారు? కొత్త సీసాలో పాత సారా అనే సామెత లెక్క కూటమి మ్యానిఫెస్టోనే గవర్నర్ చదివారు తప్పిస్తే.. కొత్త అంశాలు ఒక్కటి లేవు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 24, ఫిబ్రవరి 2025

## రైతన్నను నడిరోడ్డు మీదకు తెచ్చిన ఘనత రేవంత్ రెడ్డిదే

- యూరియా కోసం రైతులు మండుటెండల్లో తంటాలు పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండటం దుర్మార్గం
- మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్: మొన్న మహబూబాబాద్ జిల్లాలో యూరియా పంపిణీ కోసం పోలీసులు టోకెన్లు జారీ చేస్తే, నేడు జగిత్యాలలో రైతులు పాస్ బుక్కులు, ఆధార్ కార్డులు క్యూలో పెట్టిన పరిస్థితి. ఉమ్మడి రాష్ట్రంలోని రైతుల కన్నీళ్ల కడగండ్లను పునరావృతం చేస్తున్నది కాంగ్రెస్ సర్కారు. బీఆర్ఎస్ పాలనలో రైతే రాజుగా ఉన్న తెలంగాణలో రైతన్నను నట్టేట ముంచి, నడి రోడ్డు మీదకు తెచ్చిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుంది. రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫల మైంది. యూరియా కోసం రైతులు మండు టెండల్లో తంటాలు పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండటం దుర్మార్గం. రైతు డిక్లరేషన్ అని దగా చేసి, రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ పేరుతో మోసం చేసారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను కంట నీరు పెట్టిస్తున్నరు. ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతాంగానికి అవసరమైన యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నాం.



## సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా 28 మందికి ఐటీ కంపెనీలో ఉద్యోగాలు

- నియామక పత్రాలు అందించిన ఫౌండేషన్ చైర్మన్, ఐటీ సంస్థ ప్రతినిధులు.

రామచంద్రపురం: రామచంద్రపురంలోని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా 28 మంది నిరుద్యోగులకు సోమవారం ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంగారు, జైష్ణ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధుల సమక్షంలో నియామక పత్రాలు అందించారు. స్థానిక వివిఎస్ఎం కళాశాలలో ఈనెల 13న ప్రముఖ ఐటీ కంపెనీలో నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా సాఫ్ట్ వేర్ జాబ్ మేళా నిర్వహించిన సంగతి తెలిసిందే.

ఐటీ కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలో ఎంపికైన 28 మందిని తొలి ప్రాధాన్యతలో ఎంపిక చేసినట్టు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, జైష్ణ మేనేజింగ్ డైరెక్టర్ సుంకర ఉషారాణి, సీఈవో పుప్పల రామకృష్ణ తెలిపారు. అనంతరం ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించారు. త్వరలో మరిన్ని కంపెనీల్లో నియామక పత్రాలు అందించనున్నట్టు ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి, కష్టపడి చదువుకొని, ఉద్యోగ అవకాశాలు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుద్యోగులకు ప్రముఖ ఐటీ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తమ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. భవిష్యత్తులో ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా క్రమాలు విస్తృతం చేస్తామని వెల్లడించారు.

నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తమకు ఐటీ సంస్థలో ఉద్యోగాలు పొందే అవకాశం కల్పించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యంగారు, ఐటీ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఉషారాణి, సీఈఓ రామకృష్ణలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రేవంత్.. ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు వెళ్లే టైమ్ లేదా?

- ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా ?
- ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్: ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగజారుడు రాజకీయమే. ముఖ్యమంత్రికే జరిగిన ఘోర దుర్ఘటనపై సీరియస్ నెస్ లేకపోతే, ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటది ? రెస్క్యూ ఆపరేషన్ ఎలా ముందుకు సాగుతది?



ఓట్ల వేటలో జిల్లాలకు జిల్లాలు చుట్టి వచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ.. ఒక్కసారి క్షతగాత్రుల ఆర్తనాదాలతో మిన్నంటుతున్న ఎస్ఎల్బీసీ టన్నెల్ కు వెళ్లే టైమ్ లేదా ? ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా ? ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా ?

ఓవైపు సహాయక చర్యలు కొలిక్కి రాకముందే, ఇరుక్కున వారు బతికుండే అవకాశం కనిపించడం లేదని సర్కారు చేతులెత్తేస్తున్న తీరు, మరోవైపు సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మరిచి ఎన్నికలే మా తొలి ఎజెండా అనే ముఖ్యమంత్రి, సర్కారుకు కనీస మానవత్వం కూడా లేదా ? రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు, ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి గ్రాడ్యుయేట్స్ కు గాలం వేసేందుకు సిద్ధమైన సీఎంను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. సరైన సమయంలో కాంగ్రెస్ కు కర్రుగాల్చి వాత పెడ్తారు.



## ఉపవాసం

ఉపవాసం మన పూర్వీకులు మనకు ఇచ్చిన ఒక ఆనవాయితీ.. ప్రతిదీ భక్తికి ముడి పెట్టీ మనకు తెలియకుండానే శాస్త్రీయ ఫలితాలను పొందేలా చేశారు.. వివేకానందుడు అన్నట్టు సైన్స్ పెరిగినా కొద్ది హిందుత్వలోని గొప్పతనం ప్రపంచానికి తెలుస్తుంది.

అందుకు ఈ కింది ఉదాహరణ సరిపోతుంది..

జపనీస్ సెల్ బయాలజిస్ట్ యోషినోరి ఒహ్సుమీ 2016లో మెడిసిన్‌లో నోబెల్ బహుమతిని గెలుచుకున్నారు, కణాలు వాటి కంటెంట్‌ను ఎలా రీసైకిల్ చేస్తాయి మరియు పునరుద్ధరిస్తాయి, ఈ ప్రక్రియను ఆటోఫాగి అని పిలుస్తారు. ఉపవాసం ఆటోఫాగీని సక్రియం చేస్తుంది, ఇది వృద్ధాప్య ప్రక్రియను నెమ్మది స్తుంది మరియు కణాల పునరుద్ధరణపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది.

కొందరు వ్యక్తులు 24 గంటల కంటే ఎక్కువ కాలం ఉపవాసం ఉంటారు. ఆటోఫాగి అనేది ఒక సహజ ప్రక్రియ, దీనిలో కణాలు విచ్ఛిన్నమై దెబ్బతిన్న లేదా పాత భాగాలను రీసైకిల్ చేస్తాయి. ఇది సెల్యులార్ రీసైక్లింగ్ సిస్టమ్, ఇది కణాలు తమ ఆరోగ్యాన్ని మరియు పనితీరును నిర్వహించడానికి సహాయపడుతుంది.

ఆటోఫాగి కణాలు తమ ఆరోగ్యాన్ని మరియు పనితీరును నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది కణాలు క్యాన్సర్‌గా మారకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. ఇది టైప్ 2 డయాబెటిస్ మరియు అల్జీమర్స్ వ్యాధి వంటి పరిస్థితుల నుండి రక్షించడంలో సహాయపడవచ్చు!

ఆటోఫాగి అనేది మీ శరీరంలో అన్ని సమయాలలో జరుగుతుంది కానీ మీరు ఒక్కోసారి అడపాదడపా ఉపవాసం చేసినప్పుడు, ప్రక్రియ త్వరగా జరుగుతుంది – కాబట్టి గుర్తింపు పొందిన వైద్యుడిని సంప్రదించండి. వ్యాయామం లేదా కీటోజెనిక్ ఆహారం ద్వారా కూడా ఆటోఫాగిని ప్రేరేపించవచ్చు.

## ఎన్నాళ్లు భ్రమల్లో బతుకుతావ్... అసెంబ్లీకి రా..

- జగన్‌కు మంత్రి సవిత హితబోధ

అమరావతి: ప్రతిపక్ష హోదా ఎవరిస్తారో నీకు తెలీదా..? అధికారంలో 30 ఏళ్లు ఉంటున్నాంటూ ఇంకా ఎన్నాళ్లు భ్రమల్లోనే బతుకుతావ్... నిన్ను గెలిపించిన పులివెందుల కోసం ప్రజల కోసమైనా అసెంబ్లీకి రావాలని ఎమ్మెల్యే వైఎస్ జగన్ కు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖమంత్రి ఎస్.సవిత హితబోధ చేశారు. అసెంబ్లీకి వస్తే సబ్జెక్టుపైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

అమరావతిలోని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడితో కలిసి మంత్రి సవిత సోమవారం మాట్లాడారు. ప్రజలను భ్రమలో పెట్టాలని జగన్ భావిస్తున్నారని, ఆయనను నమ్మే స్థితిలో ఎవరూ లేరని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలవుతోందని, ఇంకా రాజారెడ్డి రాజ్యాంగమే కొనసాగు తోందని జగన్ అనుకుంటున్నారని మంత్రి ఎద్దేవా చేశారు.

జగన్ మాటలను నమ్మేస్థితిలో జనాలు లేరని, రాష్ట్రాభివృద్ధి ఎవరితో సాధ్యమని గ్రహించే ఆయనకు 11 సీట్లు మాత్రమే కట్టబెట్టారని అన్నారు. పరామర్శకు వెళ్లినప్పుడు ఆసుపత్రిలో ఎలా మెలగాలో కూడా తెలియడం లేదని, ఎన్నికల కోడ్ ఉంటుండగా గుంటూరు మిర్చి యార్డుకు ఎలా వెళతారని ప్రశ్నించారు. జగన్ కు ఎక్కడ ఎలా మెలగాలో కూడా తెలియకపోవడం శోచనీయమన్నారు.

### మైక్ ఇస్తాం రా

ప్రజా సమస్యలపై మాట్లాడానికి అసెంబ్లీకి రావాలని, కనీసం నిన్ను గెలిపించిన పులివెందుల ప్రజల కోసమైనా సభకు రావాలని జగన్ నుద్దేశించి మంత్రి సవిత కోరారు. ప్రజల కోసం పోరాటం చేయండి...ప్రజా సమస్యలపై మాట్లాడండి తప్పనిసరిగా మైక్ ఇస్తామని మంత్రి వ్యాఖ్యానించారు. జగన్‌కు ఎందరో సలహాదారులు ఉంటారని, వారందరి సలహాలు సూచనలు తీసుకుని అసెంబ్లీకి రావాలని, ఏ సబ్జెక్టుపైనైనా చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి సవాల్ విసిరారు.

### జగన్‌కు మెసేజ్‌లు పంపండి

మాజీ ముఖ్యమంత్రి కొడుకుగా, మాజీ సీఎంగా, మాజీ ఎంపీగా, పులివెందుల ఎమ్మెల్యేగా ప్రతిపక్ష హోదా ఎలా వస్తుందో జగన్ కు తెలియదా...? అని మంత్రి సవిత ఎద్దేశారు. మేధావులు, నిపుణులు స్పందించి, ప్రతిపక్ష హోదా ఎలా వస్తుందో..? జగన్‌కు మెసేజ్ రూపంలో తెలియజేయాలని మంత్రి




కోరారు. కేవలం ఎనిమిది నెలలో రాష్ట్రంలో అభివృద్ధిని సీఎం చంద్రబాబునాయుడు పరుగులు పెడుతుండడతో, జగన్ జీర్ణించుకోలేకపోతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు.

## మీడియాపై పక్షపాత ధోరణి సమంజసం కాదు

- స్పీకర్, ప్రభుత్వం పునరాలోచించాలి
- అసెంబ్లీ కవరేజికి అందరికీ అవకాశం ఇవ్వాలి

అమరావతి: రాష్ట్ర శాసనసభ సమావేశాల కవరేజికి కొన్ని పత్రికల, చానళ్ల,రిపోర్టర్లను అనుమతించకపోవడం సమంజసం కాదని, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూ డబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, ఐజేయూ జాతీయ కార్యదర్శి డీ సోమసుందర్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివ ఏచూరి, సామ్నా రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు, విజయవాడ అర్బన్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, దారం వెంకటేశ్వరరావు తప్పుపట్టారు. ఆమేరకు సోమవారం వారు ఒక మీడియా ప్రకటన జారీ చేశారు.




రాజ్యాంగంలో చట్టసభలకు అత్యున్నత గౌరవం ఉందని, అదే విధంగా పత్రికా రంగానికి కూడా నాలుగో స్థంభంగా కీలకస్థానం ఉందని, శాసనసభ కవరేజికి అన్ని పత్రికల చానళ్ల విలేఖరులకు అవకాశం ఇవ్వాల్సి ఉండగా కొందరికి అనుమతి ఇచ్చి మరికొం దరికి ఇవ్వకపోవడం విచారకరమని , మీడియా పట్ల అలాంటి పక్షపాత ధోరణులు కొనసాగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని యూనియన్ నాయకులు ఆ ప్రకటనలో అభిప్రాయ పడ్డారు. ఈ విషయంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ అలాంటి నిర్ణయం తీసుకుంటారని తాము ఊహించలేదని, అపారమైన రాజకీయ అనుభవం, ప్రజాస్వామ్య పరిణతి కలిగిన సభాపతి తమ నిర్ణయాన్ని పునరాలోచించాలని యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

గతంలో వైఎస్ ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో కొన్ని పత్రికలు, ఛానెళ్ల ప్రతినిధులకు శాసనసభ కవరేజికి అవకాశం నిరాకరించడం జరిగిందని, అవే తప్పులను కూటమి ప్రభుత్వం కొనసాగించడం 2024 ఎన్నికల తీర్పులోని ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధమని వారు పేర్కొన్నారు.

అలాగే ముఖ్యమంత్రి అధికారిక సమావేశాలకు కూడా కొన్ని పత్రికలు చానల్స్ ను పిలవకపోవడం తగదన్నారు.

శాసనసభ స్పీకర్, ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునః పరిశీలించి, మీడియా ప్రతినిధులు అందరికీ అవకాశం ఇవ్వాలని, రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవా లని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలకు, అసెంబ్లీ సమావేశాలకు టీవీ 9, ఎన్టీవీ, టెన్ టీవీ, సాక్షి టీవీ, సాక్షి పేపర్ తో పాటు మిగిలిన అన్ని చానల్స్, పేపర్స్ కు అనుమతి ఇవ్వాలని సోమవారం వారు ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## టన్నెల్‌లో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు స్నీపర్ డాగ్‌ల సేవలు

- దెబ్బతిన్న కన్వర్ కు మరమ్మత్తులు
- వర్టికల్ డ్రిల్లింగ్ ప్రతిపాదనకు స్వస్తి
- ఉదయం నుండి సంఘటన స్థలంలో పరిస్థితులను స్వయంగా పర్యవేక్షిస్తున్న మంత్రి కోమటిరెడ్డి
- మంత్రి కోమటిరెడ్డి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ కుమార్ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం

దోమల పెంట: SLBC దోమలపెంట వద్ద జరిగిన ప్రమాదంలో చిక్కున్న వారిని వెలికితీయడానికి కేంద్ర, రాష్ట్ర విపత్తు బృందా లతో పాటు ఆర్మీ, నేవి, సింగరేణి, కేంద్ర ప్రభుత్వ రహదారుల విభాగం, జేపీ, నవయుగ లకు చెందిన ఉన్నతాధికారుల బృందం ఇప్పటివరకు ఏడు సార్లు టన్నెల్ లో తనికీలు నిర్వహించాయి. వీరి బృందంలో దాదాపు 584 నిపుణులైన సిబ్బంది ఉన్నారు. ఉత్తరాఖండ్‌లో జరిగిన విపత్తులలో ఈ బృందాలు రెస్క్యూ ఆపరేషనలను సమర్థవంతంగా నిర్వహించాయి. వీరితోపాటు 14 మంది ర్యాట్ (ర్యాట్ హోల్ టీమ్)మైనర్స్‌ల సేవలను ముమ్మరంగా ఉపయోగిస్తున్నారు.



వీరితోపాటు, టన్నెల్‌లో ఉన్న వారి ఆచూకి తెలుసుకునేం దుకు స్నిప్పర్ డాగ్స్‌లను కూడా రప్పించారు.అయితే, నీరు ఉన్నందున ఈ స్నిప్పర్ డాగ్స్ లోపలికి వెళ్లలేక పోయాయి. ఇప్పటికే డ్యామేజి అయిన కన్వీయర్ బెల్ట్‌కు మరమ్మత్తులు చేప ట్టారు. కాగా, టన్నెల్ లోపలికి పై నుండి రంధ్రం చేసి లోపలికి వెళ్ళాలన్న (వర్టికల్ డ్రిల్లింగ్) ప్రతిపాదనను తోసిపుచ్చారు. 5 గ్యాస్ కట్టింగ్ మిషన్లు రేయిం, పగల్లు పని చేస్తున్నాయి.

కాగా, టన్నెల్‌లో సహాయ కార్యక్రమాలను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేడు ఉదయం నుండి దోమలపెంట ప్రాజెక్టు సైట్ లో ఉండి పర్యవేక్షిస్తున్నారు. నేడు సాయంత్రం జెపి కార్యాలయంలో సహాయ కార్యక్రమాలపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , స్థానిక ఎమ్మెల్యే డా. వంశీ కృష్ణ, హైడ్రా కమీషనర్ రంగనాధ్, ఆర్మీ, నేవి, NDRF, SDRF, MoRTH, నవయుగ, SCCL, జేపి సంస్థల ఉన్నతాధి కారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమావేశం అనంతరం విలేకరులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, టన్నెల్‌లో చిక్కుకున్నవారిని వెలికితీయడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటికీ వారు సజీవంగా ఉన్నట్టు ఆశాభావం వ్యక్తం చేశారు. టన్నెల్‌లో చిక్కుకున్న ఒక అధికారి మొబైల్ ఫోన్ రింగ్ అయిం దని, దాని ప్రకారం సిగ్నల్‌తో వారి లొకేషన్ గుర్తించామన్నారు.

## పోలవరం, అమరావతిని పట్టాలెక్కించాం

- విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ. 16 లక్షల కోట్లకు విస్తరించింది
- బీసీల ఉన్నతి కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామన్న గవర్నర్
- బడ్జెట్ సమావేశాల్లో ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

అమరావతి: సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత తలసరి ఆదాయం పెరిగింది. ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం. పెన్షన్లను రూ. 4 వేలకు పెంచాం.

విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. అన్న క్యాంటీన్లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం. పోలవరం, అమరావతిని పట్టాలెక్కించాం. ఇప్పటి వరకు ఇన్వెస్టర్లు రూ. 6.5 లక్షల పెట్టుబడులు పెట్టారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ. 16 లక్షల కోట్లకు విస్తరించింది. పరిశ్రమలు, పరిపాలన, ఆర్థిక వృద్ధిలో ఏఐని వినియోగిస్తున్నాం. పీపుల్స్ ఫస్ట్ విధానంతో స్వర్ణాంధ్ర సాధనకు సమగ్ర రోడ్ మ్యాప్ సిద్ధం చేశాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. బీసీ వర్గాల ఉన్నతి కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాం. నామినేటెడ్ పోస్టులు, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాం.

వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ ఆగిపోయింది. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. మెరిట్ ఆధారంగా 9 యూనివర్సిటీలకు వీసీలను నియమించాం. 2027 నాటికి పోలవరంను పూర్తి చేస్తాం. పోలవరం-బనకచర్ల పూర్తయితే రాయలసీమలో కరవు ఉండదు. ప్రతి ఇంటికి ఒక వ్యాపారవేత్త ఉండాలనేది మా లక్ష్యం.

ఏపీని ఐటీలో టాప్‌లో నిలిపేలా కొత్త ఐటీ పాలసీ తీసు



కొచ్చాం. వైసీపీ నిలిపివేసిన 93 కేంద్ర పథకాల్లో 74 పథకాలను పునరుద్ధరించాం. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. వెలిగొండ ప్రాజెక్ట్ ను త్వరలోనే పూర్తిచేస్తాం. 10 పోర్టులను అంతర్జాతీయ పోర్టులుగా అభివృద్ధి చేస్తున్నాం. 2029 నాటికి విశాఖలో 46 కిలోమీటర్లు, విజయ వాడలో 38.40 కిలోమీటర్ల మెట్రో రైల్ నిర్మాణం జరుగుతుంది. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేశాం.

## శాసన మండలికి సమర్థుడైన నాయకుడు అవసరం

- ప్రచారం విస్తృతం.."పేరాబత్తుల"దే విజయం
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, వాసంశెట్టి సత్యం ధీమా

రామచంద్రపురం: పట్టభద్రుల సమస్యలు శాసన మండలిలో విని పించే సమర్థత ఉన్న నాయకుడు ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు (1) వేసి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు పిలుపునిచ్చారు

ఎమ్మెల్సీ ఎన్నికల సమయం దగ్గర పడటంతో కూటమి పార్టీ నాయకులు ప్రచార జోరు పెంచారు. సోమవారం రామచంద్ర పురంలో పలు వార్డుల్లో పట్టభద్రులను నేరుగా కలసి కరపత్రాలు



పంచుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ అభివృద్ధి వివరిస్తూ విస్తృత ప్రచారం చేశారు. రామచంద్రపురంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూటమి నాయకులు, బూత్ ఇన్చార్జిలతో విస్తృ తంగా చర్చించారు.

ఈ సందర్భంగా ఇరువురూ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయమే లక్ష్యంగా అలుపెరగకుండా ప్రచారం చేయాలని సూచించారు. సమర్థుడు, పట్టభద్రుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న రాజశేఖర్ ను గెలిపించుకుని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని పట్టబద్రులను కోరాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

06

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 24, ఫిబ్రవరి 2025

# ప్రభుత్వ కార్యదర్శులు అసెంబ్లీలో అందుబాటులో ఉండాలి

◆ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**అమరావతి, మహానాడు:** బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో అసెంబ్లీలో సంబంధిత శాఖల కార్యదర్శులు తప్పని సరిగా అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించినట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి పలు ఆదేశాలు జారీ చేశారని వాటిని కార్యదర్శులు తప్పని సరిగా పాటించాలన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం సి.ఎస్. సమావేశ మందిరం నుండి అన్ని శాఖల కార్యదర్శులు, ప్రిన్సిఫల్ కార్యదర్శులు, స్పెషల్ సి.ఎల్.లతో ఆయన వర్చ్యువల్ సమావేశం నిర్వహించి బడ్జెట్ సమావేశాల నిర్వహణకు సంబందించి పలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని ముందుగానే మంత్రులకు అందజేయాలన్నారు. అంశాల వారీగా గత ప్రభుత్వంలో తీసుకున్న చర్యలు, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో తీసుకుంటున్న చర్యలను స్పష్టంగా తెలిపే సమగ్ర సమాచారాన్ని మంత్రులకు ముందుగానే అందజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి శాఖల వారీగా ఉన్న నోడల్ అధికారులను ముందుగానే అప్రమత్తపర్చాలన్నారు. సమావేశాలు నిర్వహించే సమయంలోనే స్టార్డు, అన్ స్టార్డు ప్రశ్నలకు అన్నింటినీ సవివరమైన సమాధానాలు మంత్రులు ఇచ్చే విధంగా వారి తగిని సమాచారాన్ని ఆయా శాఖల కార్యదర్శులు ముందు రోజే అందజేయాలని ఆదేశించారు. సమావేశాల సమయంలో ఆర్జిత శెలవులు, విదేశీ పర్యటన శెలవులు ఎవ్వరికీ మంజూరు చేయవద్దని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు ఆయన తెలిపారు. అన్ని శాఖల కార్యదర్శులు, ప్రిన్సిపల్ కార్యదర్శులు, స్పెషల్ సి.ఎస్.లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## గాలిలో ఎగిరే కారు టెస్టింగ్ సక్సెస్

**అమెరికా:** అమెరికాలోని అలెఫ్ ఎరోనాటిక్స్ అనే ఎలక్ట్రికల్ కార్ల తయారీ సంస్థ తమ తొలి ఎయిర్ ఫ్లెయింగ్ కారును టెస్ట్ చేసింది. రోడ్డుపై అది విజయవంతంగా మరో కారు మీదినుంచి ఫ్లై చేస్తూ వెళ్లింది. దీంతో తమ ప్రయత్నం సక్సెస్ అయిందని సంస్థ తెలిపింది. ఈ కార్లు అందుబాటులోకి వస్తే, ట్రాఫిక్ చిక్కులు ఉండకపోవచ్చు.

## జీవీ రెడ్డి రాజీనామా

◆ ఫైబర్ నెట్ చైర్మన్ పదవి, టీడీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా

◆ ఏపీ ఫైబర్ నెట్ ఎండీ దినేష్ బదిలీ

◆ దినేష్‌ను జీఏడీలో రిపోర్ట్ చేయాలని ఆదేశం



**అమరావతి:** ఫైబర్‌నెట్ చైర్మన్ జీవీ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నట్లు జీవీ రెడ్డి ప్రకటించారు. టీడీపీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా జీవీరెడ్డి రాజీనామా చేశారు. ఇటీవల ఫైబర్ నెట్ ఎండీపై జీవీ రెడ్డి ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఆరోపణలు చేసిన అధికారులతో కలిసి పని చేయడం ఇష్టం లేకపోవడంతోనే రాజీనామా చేశానని జీవీ రెడ్డి తెలిపారు.

### ఏపీ ఫైబర్ నెట్ ఎండీ దినేష్ బదిలీ

ఫైబర్‌నెట్ కేసు ముదురుపాకాన పడి.. కార్పొరేషన్ చైర్మన్ జివి రెడ్డి రాజీనామా చేసిన నేపథ్యంలో ఎండి దినేష్‌కుమార్‌పై బదిలీ వేటు పడింది. ఆయనను జీఏడీలో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఫైబర్ నెట్‌తో పాటు రియల్ టైమ్ గవర్నెన్స్ సీఈవో.. గ్యాస్, డ్రోన్ కార్పొరేషన్ల బాధ్యతల నుంచి రిలీవ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

## సోషల్ మీడియాలో దుష్ప్రచారంపై ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ఫిర్యాదు



**గుంటూరు:** ఈ నెల 27వ తేదీన జరుగనున్న కృష్ణా- గుంటూరు పట్టభద్రుల శాసనమండలి నియో జకవర్గ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు పోటీ చేయుచున్న సంగతి విదితమే. ఎన్నికలు పోటా-పోటీగా జరుగుతున్న తరుణంలో గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా వేదికలలో కొందరు వ్యక్తులు దురుద్దేశంతో కె.యస్. లక్ష్మణరావుపై దుష్ప్రచారం చేయుచున్నారు. కొద్ది సంవత్సరాల క్రితం మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన రెడ్డికి ప్రజా సమస్యల పరిష్కారానికై వినతిపత్రం ఇవ్వబోగా, క్రిందపడిన కాగితాలను తీయడానికి క్రిందకు వంగిన కె.యస్. లక్ష్మణరావు వీడియోలను జగన్మోహనరెడ్డి "పాదాలపై పడిన కె.యస్.లక్ష్మణరావు" అని ఓటర్లలో గందరగోళం సృష్టించి లబ్ది పొందాలనే దురుద్దేశ్యంతో కొంతమంది సోషల్ మీడియా వేదికలలో దుష్ప్రచారం చేస్తున్నారు. దీనిపై విచారణ జరిపి బాధ్యులైన వ్యక్తులపై తగు చర్యలను తీసుకోవాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి వినతిపత్రం ఇచ్చారు.

కె.యస్.లక్ష్మణరావు గతంలో 3 పర్యాయాలు శాసనమండలి సభ్యులుగా అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి అవిరళ కృషి చేశారు. ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పి.డి.ఎఫ్) సభ్యునిగా మచ్చలేని ప్రజా జీవితం గడిపారు. కానీ కొంత మంది రాజకీయ, వ్యక్తిగత లబ్ధి కోసం వారిపై దుష్ప్రచారం చేస్తున్నారు. అలా దుష్ప్రచారం చేస్తున్న వారిపై తగిన సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి,విచారణ జరిపి నిందితులపై తగు చర్య తీసుకోవాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, ఏపి డిజిపి, గుంటూరు జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీలకు కె.యస్.లక్ష్మణరావు ఎన్నికల చీఫ్ ఏజెంట్, న్యాయవాది ఎస్. రమేష్ బాబు సోమవారం తగు ఆధారాలతో ఫిర్యాదు చేశారు.

## పెండింగ్‌లో ఉన్న ఎన్టీఆర్ వైద్యసేవ అప్పుల్ని ప్రభుత్వం తీర్చింది

- ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పుల్ని తెచ్చామన్న గవర్నర్



**అమరావతి:** గత ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవకు సంబంధించి పెండింగ్ లో పెట్టిన సుమారు రూ.1770 కోట్ల మేర అప్పుల్ని ఎన్డీయే ప్రభుత్వం తీర్చిందని గౌరవ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సోమవారం ఉభయ సభలను ద్దేశించి చేసిన తమ ప్రసంగంలో పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టితో డిజిటల్ పరిజ్ఞానం మరియు సృజనాత్మకత ఉపయోగించడం ద్వారా ఆరోగ్య సంరక్షణలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పుల్ని తీసుకొస్తోం దని గవర్నర్ తెలిపారు. సుస్థిర ఆర్థిక వృద్ధికి మరియు మానవ వనరుల అభివృద్ధికి నైపుణ్యం, ఆరోగ్యకరమైన శ్రామిక శక్తి మూల స్తంభమని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోందని, ఈ దార్శనికతకనుగుణంగా విద్య, ఆరోగ్య రంగాలపై వ్యూహాత్మక దృష్టిని సారించడం ద్వారా మానవ వనరుల సామర్థ్యాన్ని బలోపేతం చేస్తోందని గవర్నర్ పేర్కొన్నారు.

డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ, ఉద్యోగుల ఆరోగ్య పథకం వంటి కీలక పథకాల్ని పునరుద్ధరించి, హైబ్రిడ్ ఆరోగ్య బీమాను ఎన్డీయే ప్రభుత్వం ప్రతిపాదిస్తోందన్నారు. ఇందులో రూ.2.5 లక్షల వరకు క్లెయింలను ఇన్సూరెన్స్ పార్టనర్ రీయింబర్స్ చేస్తారనీ, రూ.2.5 లక్షలకు మించి రూ.25 లక్షల వరకు గల క్లెయింలను ఎన్.టి.ఆర్ వైద్య సేవా ట్రస్టు రీయింబర్స్ చేస్తుందనీ గవర్నర్ తెలిపారు.



◆ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్

# యువత కోసమే మెగా డీఎస్సీ

**గుంటూరు, మహానాడు:** సచివాలయంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు నాయుడు టీచర్ పోస్టుల భర్తీ ఫైల్‌పై తొలి సంతకం చేశారని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. సోమవారం గుంటూరు అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు.

ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్‌ను మార్చి నెలలో విడుదల చేయనుందన్నారు. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులను ఈ నియామక ప్రక్రియ ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పోస్టుల ద్వారా ఎంపికైన అభ్యర్థులను వచ్చే ఏడాది విద్యా సంవత్సరానికి పోస్టింగులు కూడా ఇవ్వనుందన్నారు. దీనికి సంబంధించన ప్రణాళికను కూడా సిద్ధం చేస్తోందని పేర్కొన్నారు. 2014-19 మధ్య 2 డీఎస్సీలు జరిపి 18వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది టీడీపీ ప్రభుత్వం అని గుర్తు చేశారు.

చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల ముఖ్యమంత్రి హెూదాలో దాదాపు 11 డీఎస్సీలు జరిపి లక్షా 50 వేల పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారన్నారు. ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల్లో అధిక భాగం ఆయన హయాంలో ఉద్యోగాలు పొందినవారేనన్నారు.

2019 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 23 వేలకు పైగా ఖాళీగా ఉన్నాయని, మెగా డీఎస్సీ ఇస్తానని యువతకు జగన్ రెడ్డి హామీనిచ్చి, అధికారం చేపట్టిన 4 ఏళ్ల 9 నెలల తరువాత 2024 ఎన్నికలకు సరిగ్గా 2 నెలల ముందు కేవలం 6,100 పోస్టులకు డీఎస్సీ విడుదల చేసి నిరుద్యోగులను జగన్ రెడ్డి మోసం చేశాడని మండిపడ్డారు.

పాదయాత్రలో నోటికి వచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే జగన్ రెడ్డి తన విశ్వరూపం చూపెట్టాడన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో రెండుసార్లు నోటిఫికేషన్ ఇస్తే 2019-2024 జగన్ ఒక్కసారి కూడా విడుదల చేయకపోవటం సిగ్గు చేటన్నారు. ప్రతిపక్ష హెూదాలో ఉన్నప్పుడు ప్రతి ఏడాది డీఎస్సీ అని, అధికారం చేతుల్లో ఉన్నప్పుడు ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించకుండా కాలం గడిపేసిన దగాకోరు జగన్ రెడ్డి అని ఆరోపించారు.

టెట్, డీఎస్సీ కలిపి నోటిఫికేషన్ ఇచ్చి అభ్యర్థులను గందరగోళానికి గురి చేసిన ఘనుడు జగన్ రెడ్డి అని అన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన 30 రోజు ల్లోనే పరీక్షలు పెట్టడానికి ప్రణాళిక చేసిన తుగ్లక్ దేశంలో ఎక్కడైనా ఉన్నాడు అంటే కేవలం జగన్ రెడ్డి మాత్రమే అని ఎద్దేవా చేశారు.

# 'దర్శి' రోడ్లకు త్వరలో మహర్దశ

◆ అంచనాలకు సీఎం చంద్రబాబు ఆదేశం

◆ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వెల్లడి

**దర్శి, మహానాడు:** దర్శి నియోజకవర్గంలోని రోడ్లకు త్వరలో మహర్దశ పట్టనుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వెల్లడించారు. ఈ మేరకు ఆమె సోమ వారం విలేఖర్లతో మాట్లాడారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి సమగ్ర అంచనాలు రూపొందించాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు అందాయని తెలిపారు. ముఖ్యమంత్రివ చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లను కలిసి పలుమార్లు ఇక్కడి రోడ్ల దుస్థితిని తెలిపానని, ఈ మేరకు వారు స్పందించారన్నారు. సానుకూలంగా స్పందించి సీఎం.. అందుకు అవసరమైన నిధుల మంజూరుకు వచ్చే తొమ్మిదో ఫైనాన్సు బడ్జెట్లో నిధులు కేటాయించేందుకు ఆదేశాలు జారీ చేశారు. దర్శి అభివృద్ధిలో రహదారుల నిర్మాణం ఒక ముందడుగుగా చెప్పవచ్చు అని అన్నారు.

నియోజకవర్గంలోని గ్రామాల లింకు రోడ్లు అదేవిధంగా కురిచేడు - దొనకొండ ఆర్ అండ్ బి ప్రధాన రహదారి విస్తరణ పనులను గుర్తించాలని ముఖ్యమంత్రిని కోరినట్టు లక్ష్మి చెప్పారు. కురిచేడు - దొనకొండ రోడ్డు 25 కోట్లతో ప్రాథమిక అంచనాలను ఇప్పటికే పంపామని అయితే డీటెయిల్ అంచనాలు రూపొందించాలని కోరారు అన్నారు. పంచాయతీరాజ్ పరిధిలోని గ్రామీణ రోడ్లైన ప్రధానంగా తాళ్లూరు మండలంలోని శివరాంపురం- తూర్పు గంగవరం, తాళ్లూరు- గుంటిగంగ, తాళ్లూరు- కుంకుపాడు, ముండ్లమురు మండలంలో ఇదరా-



వేముల వయా కొమ్మవరం, రిచేడు మండలంలోని ఎన్ఎస్‌పీ అగ్రహారం- బోధనంపాడు, దొనకొండ మండలంలోని రుద్రసముద్రం-పోలేపల్లి, దొనకొండ - రాయవరం ఆర్‌ఆర్‌బీ రోడ్డు-కట్టకిందపల్లి వయా మల్లంపేట, దర్శి మండలంలో చందలూరు-అబ్బాయి పాలెం...

ఈ ఎనిమిది రహదారులకు దాదాపు 35 కోట్లు అవసరం అవుతాయని సీఎంకు వివరించినట్టు తెలిపారు. వీటిని కూడా పూర్తి చేసుకునేందుకు నివేదికల రూపొందించాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు అందడం శుభపరిణామమని లక్ష్మి ఆనందం వ్యక్తం చేశారు.

## పట్టుబడితేనో, ఆందోళన చేస్తేనో రాదు సారు.. 'హెూదా'!

◆ '20 సూత్రాల' చైర్మన్ దినకర్ హితవు



**అమరావతి, మహానాడు:** రాజ్యాంగబద్ధ హెూదాలు "నిబంధనలు" కు లోబడి మాత్రమే వస్తాయి... పట్టుబడితేనో లేక ఆందోళనలతో ప్రతిపక్ష హెూదా రాదని '20 సూత్రాల' చైర్మన్ లంకా దినకర్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏపీ అసెంబ్లీలో ఉన్న నిబంధనల మేరకు 175 సభ్యులలో కనీసం 10% సభ్యులు (18 మంది శాసన సభ్యులు) ఉంటేనే ప్రతిపక్ష హెూదా లభిస్తుంది. ఏపీలో వైసీపీ బలం 11 మంది శాసన సభ్యులు మాత్రమే ఉన్నారన్న సంగతి జగన్ కి తెలియదా? అని దినకర్ ప్రశ్నించారు. లేని హక్కులు కల్పించుకొని రాజ్యాంగేతర ఆలోచనలతో పాలన చేసి, అధికారం కోల్పోయిన అనంతరం అదే పంథాలో జగన్ ఇప్పటికీ ఉన్నారు. వైసీపీ శాసన సభ్యులు నిబంధనల మేరకు శాసనసభలో ప్రజాసమస్యల పైన తమ వాణిని వినిపించే బాధ్యతను ప్రజలు ఇచ్చినా జగన్ బేఖాతరు చేస్తూ లేని హక్కుల కోసం వెంపర్లాడుతున్నారని ఆయన విమర్శించారు. మంచీచెడులు బేరీజు వేసుకోకుండా చేసే ఈ రకమైన ఆలోచన సరళి ప్రజాస్వామ్యానికి ప్రమాదమని దినకర్ హెచ్చరించారు.

## వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి 'తల్లికి వందనం'!

● గవర్నర్ ప్రసంగం భేష్

● వైసీపీ విధ్వంసకర పాలన, కూటమి అభివృద్ధి ప్రణాళికలూ ఉన్నాయ్

● గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పార్థసారథి

**అమరావతి, మహానాడు:** గవర్నర్ ప్రసంగంలో గత ప్రభుత్వ విధ్వంసక పాలన, రాష్ట్రానికి జరిగిన నష్టం, పది సూత్రాల ద్వారా ప్రస్తుత ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు స్పష్టంగా ఉన్నాయని, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పులతో అధోగతి పాలు చేసిందని, 9,400 కోట్ల కేంద్ర రాయితీలను సద్వినియోగం చేసుకోకుండా రాష్ట్రంపై భారం మోపారని గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పార్థసారథి విమర్శించారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు.



ప్రస్తుత ప్రభుత్వం 9,300 కోట్ల బకాయిలు చెల్లించి కోల్పోయిన పథకాలను పునరుద్ధరి ంచిందని, గత ఐదేళ్లలో 10.4%కి పడిపోయిన జీడీపీని 2024-25లో 12.5%కి పెంచామని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 ద్వారా ఈ లక్ష్యాలు సాధ్యమవుతాయని, బలహీన వర్గాల అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. గీత కార్మికులకు 15% రిజర్వేషన్, నాయీ బ్రాహ్మణులకు పలు రకాల సహాయాలు అందిస్తున్నామని మంత్రి వివరించారు. గృహ నిర్మాణానికి గత ప్రభుత్వం 1.80 లక్షలలో 30,000 మాత్రమే ఇస్తుంటే, ప్రస్తుత ప్రభుత్వం 50,000 నుండి 70,000 వరకు అందిస్తోందని తెలిపారు. చంద్రబాబు గారు గతంలో ప్రజల వద్దకు పాలన తీసుకువెళ్ళగా, ఇప్పుడు ప్రజల చేతుల్లోకి పాలన వచ్చిందని, దీనివల్ల పరిపాలన సులభతరమైందని అన్నారు. ఆరు లక్షల కోట్లతో 4 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని, తల్లికి వందనం పథకం వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలవుతుందని ప్రకటించారు.

ప్రస్తుత ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతుల్యంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల కోసం పోరాడాల్సిన జగన్ ఎమ్మెల్యేలు ఒక వ్యక్తి కోసం దిగజారారని, పదవుల కోసం, హాజరు కోసం మాత్రమే సభకు వస్తున్నారని, ప్రజలు వీరిని నిందిస్తున్నారని విమర్శించారు.

# ఉద్యోగాల పేరిట రూ.35 లక్షల మోసం!

◆ చిలకలూరిపేట బత్తుల శ్రీగణేష్ నిరుద్యోగులకు బురిడీ

◆ బాధితులు టీడీపీ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

◆ భూ కబ్జాలపైనా వెల్లువెత్తిన వినతులు

◆ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, ఎన్విరాన్ మెంట్ మేనేజ్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి

**మంగళగిరి, మహానాడు:** భూ కబ్జాలు, ఆక్రమణలతో పాటు ఆన్ లైన్‌లో అక్రమ మార్పులు.. ఉద్యోగాల పేరుతో మోసాలపై సోమవారం గ్రీవెన్స్‌లో అర్జీదారులు వినతులు అందించి న్యాయం చేయాలంటూ నేతల ముందు ఆవేదన వెలిబుచ్చారు. మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, ఎన్విరాన్ మెంట్ మేనేజ్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డిలు వారి నుండి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

- పాస్ పుస్తకాలు ఉండి రిజిస్ట్రేషన్ కలిగిన భూమిని గత ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో 22ఏలో పెట్టారని దయ చేసి దాన్ని సరిచేసి సమస్యను పరిష్కరించాలని గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం గనికపూడి గ్రామానికి చెందిన షేక్ అప్సాన విజ్ఞప్తి చేశారు.
- తిరుపతి జిల్లా, చిట్టమూరు మండలం మల్లం గ్రామానికి చెందిన పర్రి కోటేశ్వరమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తమకు వారసత్వంగా వచ్చిన భూమికి వైసీపీకి చెందిన మణి అనే వ్యక్తి దొంగ డాక్యుమెంట్స్ సృష్టించి కబ్జా చేసేందకు కుట్ర చేస్తున్నారని.. దీనిపై విచారించి అతని వద్ద ఉన్న దొంగ డాక్యుమెంట్లను రద్దు చేయాలని ఆమె గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేసింది.
- శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మండలం శ్రీ కంఠపురం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి విజ్ఞప్తి చేస్తూ.. తమ స్థలాన్ని కబ్జాదారులు ఆక్రమించుకొని ఆవులను కట్టేయడమే కాకుండా తమను చంపుతామని బెదిరిస్తున్నారని.. తమ స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తుల నుండి తమకు ప్రాణ హాణి ఉందని.. దయ చేసి తమకు రక్షణ కల్పించి స్థలాన్ని కబ్జా నుండి విడిపించాలని వేడుకున్నారు.



- ప్రకాశం జిల్లా, తుళ్లూరు మండలం తురకపాలెం గ్రామానికి చెందిన చంద్రగిరి శ్రీనిసువాల రెడ్డి తదితరులు విజ్ఞప్తి చేస్తూ.. చిలకలూరి పేటకు చెందిన బత్తుల శ్రీగణేష్ అనే వ్యక్తి ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి నలుగురి వద్ద రూ. 35 లక్షలు తీసుకొని మోసం చేశారని.. అతనిపై చర్యలు తీసుకొని తమ డబ్బులు తమకు తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేశాడు.
- తూర్పు గోదావరి జిల్లా, తోకాడ గ్రామానికి చెందిన పలువురు ఎస్సీ కాలనీకి చెందిన వ్యక్తులు విజ్ఞప్తి చేస్తూ... మేకల లక్ష్మీ పతి అనే వైసీపీ వ్యక్తి పూర్వం నుండి తాము వెళ్తున్న రహదారి ఆక్రమణ చేసి మూసి వేశాడని.. దాంతో తమకు దారి సమస్య ఏర్పడిందని.. దయ చేసి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.
- తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు మండలం వాడపల్లికి చెందిన గోలి రాధ విజ్ఞప్తి చేస్తూ.. రాజవరం గ్రామంలో తామ భూములను మరొకరి పేరుమీదకు అక్రమంగా మార్చారని ఆ భూములకు సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వాటిని పరిశీలించి తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- తూర్పు గోదావరి జిల్లా, సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో పంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారని.. దాదాపు రూ. 2 కోట్ల వరకు స్వాహా చేశారని.. దీనిపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జానకీ రామయ్య అనే వ్యక్తి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- ఎన్టీఆర్ జిల్లా, జి. కొండూరు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన ఎలుబండి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేస్తి.. 1947 నుండి రిజిస్ట్రర్ అయ్యి లింక్ డాక్యూమెంట్‌లు కలిగి ఉన్నా కాని తమ స్వాధీనంలో ఉన్న భూమిని ఆన్‌లైన్ చేయమంటే పట్టించుకోవడం లేదని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.
- రాష్ట్ర వ్యాప్తంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాల్లో పని చేస్తున్న హౌస్ కీపింగ్ వర్కర్లు, సెక్యూరిటీ గార్డ్సును తొలగిస్తున్నట్టు ప్రచారం ఉందని, ఆ తొలగింపును వెంటనే రద్దు చేసి తమను యథావిధిగా కొనసాగించాలని వారు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

07

డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 24, ఫిబ్రవరి 2025||

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం కృషి చేద్దాం

**నరసరావుపేట, మహానాడు:** ఇక్కడి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఆఫీస్ లో ఉమ్మడి కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం వేడుక సోమవారం జరిగింది.

పల్నాడు జిల్లా అడ్వకేట్స్ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి మద్దతుగా, మొదటి ప్రాధాన్యత ఓటు 1వ అంకె వేయాలని పల్నాడు జిల్లా ఇంచార్జి కొమ్మాలపాటి శ్రీధర్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అడ్వకేట్లను కోరారు. ఇంకా, కూటమి అభ్యర్థి విజయం సాధించేందుకు న్యాయవాదులు, మద్దతుదారులు సమష్టిగా కృషి చేయాలని నేతలు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



## జగన్ ఆశ... ఆవిరి!

- సోమవారం నాటి అసెంబ్లీ హాజరుని పరిగణలోకి రాదు
- అసెంబ్లీ వర్గాల ప్రకటన
- నేడు అసెంబ్లీకి వస్తారా?



**అమరావతి, మహానాడు:** ఎంతో ఆశతో పులివెందుల ఎమ్మెల్యే పదవి అనర్హత నుంచి తప్పించుకుందాం అని ట్రై చేసిన జగన్ రెడ్డికి, అసెంబ్లీ సిబ్బంది షాకింగ్ న్యూస్ చెప్పారు. సభ బిజినెస్ జరిగిన రోజు మాత్రమే హాజరు లెక్కలోకి వస్తుందని, గవర్నర్ ప్రసంగం లాంటి ప్రత్యేక సందర్భాల్లో హాజరు తీసుకోమని, టెక్నికల్‌గా హాజరు ఉండదని స్పష్టం చేశారు.

దీంతో ఒక్కసారిగా జగన్ రెడ్డి గుండెల్లో రాయి పడినట్టు అయ్యింది. సోమవారం వస్తే మరో 60 రోజులు వెళ్ళాల్సిన పని లేదని ప్లాన్ వేసిన జగన్ రెడ్డి కి ఇది షాకింగ్ న్యూస్ అనే చెప్పాలని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి రేపు అసెంబ్లీకి వస్తారా... బెంగుళూరు చెక్కేస్తారో చూడాలని వారంటున్నారు.



**వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సోమవారం నాటి అసెంబ్లీ సమావేశాలకు పార్టీ కండువా మెడలో వేసుకుని వచ్చారు. తరువాత దానిని తీసివేశారు.**

## పాస్టర్స్ గౌరవ వేతనం కొరకు బడ్జెట్ రిలీజ్ ఆర్డర్స్ ఇప్పించాలి

- సీఎంకు ప్రొఫెసర్ జోసెఫ్ మోసిగంటి విజ్ఞప్తి



**గుంటూరు, మహానాడు:** మూడు నెలల పాస్టర్స్ గౌరవ వేతనం కొరకు సుమారు 13 కోట్ల బడ్జెట్ ని బడ్జెట్ రిలీజ్ ఆర్డర్స్ ఇప్పించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆంధ్ర రాష్ట్ర క్రైస్తవ సమాజం తరపున జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ జోసెఫ్ మోసిగంటి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్మోహన్ రెడ్డి పాస్టర్ల గౌరవ వేతనం ఇస్తానని మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ అధికారంలోకి వచ్చిన మూడేళ్ళ తర్వాత అనేకసార్లు నియమ నిబంధనలు మార్చి పాస్టర్స్ ని అనేక ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. తర్వాత కేవలం 8,419 మంది పాస్టర్స్ ని అర్హులుగా చేశారని, అయితే టీడీపీ పాస్టర్స్ గౌరవ వేతనం మేనిఫెస్టోలో పెట్టి,, నారా లోకేష్ ఇచ్చిన మాటను బట్టి అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల లోపు లోనే గౌరవం వేతనం మంజూరు చేశారని తెలిపారు. లోకేష్ కి, ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ సహాయపడిన వరల రామయ్యకి, కొడాలి విజయ్ కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జగన్ అండ్ కో డ్రామాలకు నవ్వుకుంటున్నారు

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**అమరావతి, మహానాడు:** వైసీపీ అధినేత, పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్ మోహన్ రెడ్డి అండ్ కో సోమవారం అసెంబ్లీలో చేసిన డ్రామాను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఎద్దేవా చేశారు. సోమవారం ఏపీ అసెంబ్లీ సమావేశాలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వచ్చిన జగన్ రెడ్డి, తర్వాత ప్రజా దేవాలయం లాంటి అసెంబ్లీ వైపు కన్నెత్తి చూడలేదని, అసెంబ్లీకి రాకపోతే అనర్హత వేటు వేస్తారనే భయంతో అసెంబ్లీకి వచ్చి, గవర్నర్ ప్రసంగం సమయంలో వారి సభ్యులతో "జగన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా" ఇవ్వాలని నినాదాలు చేయించారని విమర్శించారు. వాక్ అవుట్ పేరుతో డ్రామాలు ఆడి బయటకి వెళ్ళిపోవటం చూసిన రాష్ట్ర ప్రజలలో చులకన అయ్యారన్నారు.

## ఎక్కడా తగ్గాల్సిన అవసరం లేదు...

- పార్టీ శ్రేణులతో వైఎస్ జగన్

**తాడేపల్లి, మహానాడు:** పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సోమవారం మాజీ సీఎం వైయస్.జగన్ భేటీ అయ్యారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్రంగా ఉంది.. మనం యుద్ధ రంగంలో ఉన్నాం, విజయం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల విషయంలో రాజీలేని పోరాటం చేయాలి, నిజాయితీగా, చిత్తశుద్ధితో ప్రజల తరపున పోరాటం చేయాలి.. ప్రజలకు తోడుగా, ప్రజల్లో ఉంటే గెలుపు సాధించినట్టేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. ప్రజాసమస్యలపై పోరాటంలో వెనుకడుగు వేయొద్దు. ఈ ప్రభుత్వాన్ని చూసి భయపడాల్సిన అవసరం లేదు.

ప్రతి ఒక్కరికీ నేను భరోసా ఇస్తున్నాను, అండగా ఉంటాను. ప్రతిపక్షంలో మన సమర్థతను నిరూపించుకోవడానికి ఇదొక అవకాశం. పార్టీకోసం, ప్రజలకోసం గట్టిగా పనిచేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. కళ్లు మూసుకుని, తెరిచేలోగా ఏడాది గడిచిపోతోంది. జమిలి ఎన్నికలు అంటున్నారు. అదే జరిగితే ఎన్నికలు మరింత ముందుగా వస్తాయి. అందుకే ప్రజా సమస్యల విషయంలో ఎక్కడా రాజీ వద్దు. ప్రజల తరఫున గొంతు విప్పే విషయంలో ఎక్కడా తగ్గాల్సిన అవసరం లేదు.

రాజకీయాల్లో మనం విలువలు, విశ్వసనీయత పాటిస్తున్నాం కాబట్టే ఎన్నో క్లిష్టపరిస్థితులను అధిగమించాం. ఇంత దూరం ప్రయాణం చేశాం. అసెంబ్లీలో మనం తప్ప వేరే ప్రతిపక్షం లేదు. ప్రతిపక్ష హోదా విషయంలో అధికార పార్టీ వైఖరిని ప్రజలకు తేటతెల్లం చేసేందుకే ఇవాళ అసెంబ్లీకి వెళ్లాం. ప్రతిపక్ష హోదా ఇస్తే.. హక్కుగా మనకు సమయం ఇవ్వాల్సి వస్తుంది. సభా నాయకుడికి దాదాపు సమాన స్థాయిలో సమయం ఇవ్వాల్సి ఉంటుంది. అందుకనే ప్రతిపక్ష హోదాను ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు.

## కేసుల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు!

- వైసీపీ పాలనపై లోకేష్ విమర్శ

**అమరావతి, మహానాడు:** గత పాలకులు కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడితే... చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రగతిశీల ప్రభుత్వం నిరంతరం రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం పరితపిస్తోంది. రాష్ట్రంలో మిర్చి రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చేసిన ప్రయత్నాలు ఫలించాయని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కేంద్రప్రభుత్వ పెద్దలతో ముఖ్యమంత్రి నిరంతరం జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరోసగం భరించేలా మిర్చి రైతులకు క్వింటాలు కనీస మద్దతు ధర రూ.11,781లు చెల్లించేందుకు కేంద్రం అంగీకరించింది. 2024-25 సంవత్సరంలో రైతులు పండించిన 2.58 లక్షల టన్నుల మిర్చిని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని నిర్ణయించడం హర్షణీయం. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది. ముఖ్యమంత్రి వినతికి పెద్దమనసుతో సానుకూలంగా స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కి, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు నా కృతజ్ఞతలు అని తెలిపారు.



## ప్రజాతీర్పుపై గౌరవం లేకపోతే రాజీనామా చేయండి

- జగన్ తీరుపై మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం



**అమరావతి, మహానాడు:** అసెంబ్లీలో జగన్ రెడ్డి అండ్ కో వ్యవహరించిన తీరుపై మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును జగన్ రెడ్డి అవమానిస్తు న్నారు. ప్రతిపక్ష హోదా అడగడానికి మాత్రమే అసెంబ్లీకి రావడం చట్ట సభాల్ని కించపరచడమేనని మంత్రి విమర్శిం చారు. ఈమేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్లు అధికారంలో ఉండి జగన్ రెడ్డి పాలన మొత్తాన్ని అవహేళన చేశారు. జగన్ రెడ్డి అవినీతి, అరాచక పాలనపై విసిగిపోయి మొన్నటి ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. ఆయన ఇంకా, ఏమన్నారంటే..

ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సింది పోయి... ప్రతిపక్ష హోదా ఇస్తేనే ప్రజల పక్షాన నిలబడతామని చెప్పడం సిగ్గు చేటు. గత ఐదేళ్లు టీడీపీకి ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తామని జగన్ రెడ్డి మాట్లాడిన మాటలు మరిచిపోయారా? గత ఐదేళ్లు మీరు ఎన్ని అరాచకాలకు పాల్పడినా, ఇబ్బందులకు గురి చేసినా టీడీపీ నేతలు అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై పోరాడారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు అనే విషయం కూడా తెలియకుంటే ఎలా.? ఓట్లేసి గెలిపించిన ప్రజలు, ఎంఎల్ఏగా అవకాశం కల్పించిన ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే జగన్ రెడ్డి అసెంబ్లీకి రావాలి. ప్రజాతీర్పుని గౌరవించను అంటే ఎంఎల్ఏ పదవికి రాజీనామా చేయాలి.

## శ్రీశైలంలో మహాశివరాత్రి ఏర్పాట్లు మంత్రి ఆనం పరిశీలన

**శ్రీశైలం, మహానాడు:** మహాశివరాత్రి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై భక్తుల అభిప్రాయాలను వారు అడిగి తెలుసుకున్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన తర్వాత మరిన్ని మార్పులు చేయాలని గుర్తించినట్టు మంత్రి ఆనం మీడియాకు తెలిపారు. శ్రీశైలంలో ఇరుముడులు విరమణకి భవిష్యత్‌లో ఇబ్బంది లేకుండా శబరిమల తరహాలో గదులు నిర్మిస్తామని, సామాన్య భక్తులకు ప్రయోజనాలు కలిగే విధంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తాం, సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అధికారులతో చర్చించి శాశ్వత అభివృద్ధి పనులు



చేస్తామని మంత్రి ఆనం వెల్లడించారు.

## బీజేపీ 8 ఎంపీ స్థానాలు గెలిచి తెలంగాణకు ఏం సాధించింది?

- కేటీఆర్, హరీశ్ రావు ఢిల్లీ వెళ్లి కాళ్లు పట్టుకోగానే కేసులు బండి సంజయ్ నీరుగారుస్తున్నారు
- కృష్ణ మాదిగకు ముద్దు పెట్టిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎందుకు పార్లమెంట్ లో చట్టం చేయరు?
- మమ్మల్ని ఓడించమంటే బీజేపీ వాళ్ళను గెలిపించమనేగా అర్థం
- మంచిర్యాల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మంచిర్యాల:** మీరు ఒక్క ఓటు వేస్తే ఇద్దరు సేవకులుగా ప్రేమ్ సాగర్ రావు, సురేఖ లభించారు. ఇక్కడ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు పోటీపడుతున్నారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అభ్యర్థులను నిలబెట్టలేదు. బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, కేటీఆర్, కవిత కాంగ్రెస్ ను ఓడించమంటున్నారు. ఎవరికి ఓటు వేయమని బీఆర్ఎస్ నాయకులు కోరుతున్నారు? కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవిత ఎవరికి ఎంఎల్సీ ఎన్నికల్లో ఓటు వేస్తారో తెలపాలి.

లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కి 8 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోతే 8 చోట్ల బీజేపీ గెలిచింది. ఇందులో ఉన్న మతలబు ఏమిటి? బీజేపీ 8 ఎంపీ స్థానాలు గెలిచి తెలంగాణకు ఏం సాధించింది? తెలంగాణ నుంచి బీజేపీ కి ఎంపీలు కావాలి. మా ఓట్లతో కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రి కావాలి కానీ తెలంగాణకు మీరు ఏం చేశారు? ప్రాణహిత చేవెళ్లను చేపడితే ఆదిలాబాద్ సస్యశ్యామలం అయ్యేది. మహారాష్ట్ర అనుమతులు ఇవ్వలేదన్నారు. అనుమతులు బీజేపీ ఎందుకు ఇప్పించలేదు? మేము ఉపాధ్యాయ ఉద్యోగాలతో పాటు ఇతర ఉద్యోగాలు 55 వేలు ఇచ్చాం. మేము ఉద్యోగాలు ఇవ్వడం నిజం కాకపోతే మీరు మాకు ఓటు వేయవద్దు. మేము 55 వేల ఉద్యోగాలు ఇస్తే నరేంద్ర మోదీ తెలంగాణకు 2 ఉద్యోగాలు ఇచ్చారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి మాత్రమే 2 ఉద్యోగాలు నరేంద్ర మోదీ ఇచ్చారు. నైపుణ్యాల పెంపునకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభించాం. రాబోయే ఒలింపిక్స్ లో గోల్డ్ మెడల్స్ సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం.

దక్షిణ కొరియా లోని ఒక్క యూనివర్సిటీ నుంచి పాల్గొన్న ఒక్క మహిళ 3 గోల్డ్ మెడల్స్ సాధిస్తే 100 కోట్ల పైన జనాభా ఉన్న మనదేశం ఎన్ని గెలిచింది. ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగాల సాధనకు దావోస్ సదస్సులో పాల్గొని కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నాం. ఈ రోజు కూడా ఒక సాఫ్ట్వేర్ సంస్థ ప్రారంభించి వచ్చా. మా ప్రభుత్వం 25 లక్షల కుటుంబాలకు రూ. 21 వేల కోట్ల రుణ మాఫీ చేశాం. రుణమాఫీ అయిన కుటుంబాల వారు నరేంద్ర రెడ్డికి ఓటు వేయాలి.

3 ఎకరాల వరకు రైతు భరోసా వేశాం. మార్చి 31 వరకు రైతు భరోసా పూర్తి చేస్తాం. అక్కాచెల్లెళ్లు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, 200 లోపు యూనిట్ల విద్యుత్ ఇళ్లకు ఉచితంగా వచ్చే వారు నరేందర్ రెడ్డి కి ఓటు వేయండి. పదేళ్ల కాలంలో కేసీఆర్ ఏం వెలగబెట్టారు?

మిగులు రాష్ట్రాన్ని దివాలా తీయించి కేసీఆర్ ఫాం హౌస్ లో చల్లగా పడుకున్నాడు. మమ్మల్ని ఓడించమంటే బీజేపీ వాళ్ళను గెలిపించమనేగా అర్థం.



రాష్ట్ర అభివృద్ధికి నేను కొట్లాడుతుంటే నా కాలు పట్టుకొని, నా అంగీ పట్టుకొని కేసీఆర్ అడ్డుకుంటున్నారు. మోదీ, కేసీఆర్ కలిసి రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. పెద్ద బీసీని చెప్పుకునే మోదీ 12 ఏళ్లుగా చేయని బీసీ కుల గణనను 12 నెలల కాలంలో నేను చేశా. 1931 తర్వాత చేయని కుల గణనను నేను చేశా. ఎస్సీ వర్గీకరణ తీర్మానాన్ని మేము అసెంబ్లీలో ఆమోదించాం. మంద కృష్ణ మాదిగకు ముద్దు పెట్టిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎందుకు పార్లమెంట్ లో చట్టం చేయరు? మేము కేసులు పెడితే అమెరికా నుంచి ప్రభాకర్ రావు రాకుండా చేస్తుంది. ఎవరో బండి సంజయ్ చెప్పాలి. మేము ఫార్ములా ఈ రేస్, గొర్రెల స్కామ్ కాగితాలను ఈడీ పట్టుకుపోయింది. కేటీఆర్, హరీశ్ రావు ఢిల్లీ వెళ్లి కాళ్లు పట్టుకోగానే కేసులు బండి సంజయ్ నీరుగారుస్తున్నారు. మెట్రో రైల్ రాకుండా కిషన్ రెడ్డి, మూసీ పునరుజ్జీవం కాకుండా ఈటల రాజేందర్ అడ్డుకుంటున్నారు.

రాష్ట్రానికి సంబంధించి ప్రతి పనిని కేంద్రంలో కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు. నిజంగా కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మూసీ పునరుజ్జీవం, పాలమూరు రంగారెడ్డికి అనుమతులు, నిధులు, మెట్రో రైలు కు అనుమతులు, నిధులు సాధించాలి. నేను ఎవరిని దూషించదలుచుకోలేదు. మీకు తెలియజేయడానికి ఇవన్నీ చెప్పా. పదేళ్లుగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉండి ఏం చేయలేని వాళ్లు పది నెలల మా పాలనపై పడుతున్నారు. ఎన్నికల కోడ్ తో మేము పది నెలలు కూడా పూర్తిగా పాలించలేదు. నేను మీలో ఒకడిని.. సామాన్యుడిని.

## అసెంబ్లీలో జగన్ వైఖరిపై ఎమ్మెల్యేల మండిపాటు!

**అమరావతి, మహానాడు:** అసెంబ్లీకి వైసీపీ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు హాజరయ్యారు.. గవర్నర్ మాట్లాడుతున్నప్పుడు వారు చేసిన పని ప్రజలు సిగ్గు పడేలా ఉంది.. ఈ ప్రభుత్వం విధి విధానాలపై గవర్నర్ ప్రసంగిస్తున్నప్పుడు పొడియం వద్దకి వచ్చి అరుపులు, పేపర్లు విసురుతూ వికృత చేష్టలు చేస్తూ అవమానాపరిచారని బీజేపీ ఎమ్మెల్యే, బీజేపీ శాసన సభ పక్ష నేత విష్ణు కుమార్ రాజు విమర్శించారు. ఈ మేరకు ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడారు. ఉన్న పది నిముషాలు వైసీపీ సభ్యులు గందరగోళం చేశారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చి వారికి న్యాయం చేశారు. 60 రోజుల్లో ఒకసారైనా ఉండాలని భయంతో సంతకం పెట్టడానికి వచ్చారు. ప్రజల సమస్యల పై అసెంబ్లీ లో మాట్లాడేందుకు నిన్ను శాసన సభ్యుడిగా ఎన్నుకున్నారన్న విషయాన్ని వారు విస్మరించారు.

బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ప్రజలే జగన్ కి ప్రతిపక్ష హోదా కూడా పనికి రారని తీర్పు ఇచ్చారు. ప్రతిపక్ష హోదా అనేది మేం ఇచ్చేది కాదు ప్రజలు ఇచ్చేది అది జగన్ తెలుసుకోవాలి. ఇంట్లో కూర్చుని మాట్లాడితే మేం సమాధానం చెప్పాలా? అసెంబ్లీ సమావేశాలకి వచ్చి ప్రజా సమస్యలు తెలియజేయాలి. అంతే కానీ గవర్నర్ ప్రసంగానికి అడ్డుపడి ప్రతి పక్ష హోదా కావాలని డిమాండ్ చేయటం మంచి పద్ధతి కాదు.

అసెంబ్లీ కి జగన్ సంతకం పెట్టడానికి మాత్రమే వచ్చారు... వారి దగ్గర ఉన్న పేపర్లని చించేసి గవర్నర్ ని అవమాన పరిచారని ఎచ్చెర్ల బీజేపీ ఎమ్మెల్యే ఈశ్వరరావు విమర్శించారు. ఈ మేరకు ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. వైసీపీ శాసన సభ్యులు క్షమాపణ చెప్పాలి. ప్రతి పక్షం ఉంటేనే ప్రజల సమస్యలు మాట్లాడతారా అని ఆయన ప్రశ్నించారు.

## బంక్‌లపై ఆకస్మిక దాడులుంటాయ్

- డి.జి. హరీష్ కుమార్ గుప్తా హెచ్చరిక



**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలోని సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే కార్యకలాపాలకు పాల్పడవద్దని పెట్రోల్ బంక్ డీలర్లు, యజమానులందరినీ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డి.జి. హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఆకస్మిక దాడులు మరింతగా కొనసాగుతాయని పేర్కొన్నారు..

## పన్నుల బకాయిలు వసూలుకు స్పెషల్ డ్రైవ్

- పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఆదేశం

**అమరావతి, మహానాడు:** మున్సిపాలిటీల్లో పన్నుల బకాయిల వసూలుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించండి.. ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను వసూళ్లు తక్కువగా ఉండటంతో మున్సిపాలిటీలకు భారీగా ఆదాయం లోటు ఏర్పడింది.. మున్సిపల్ కమిషనర్లు పన్నులు చెల్లించని ఖాళీ భూముల యజమానులకు నోటీసులు అందించాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మున్సిపాలిటీల్లో పెండింగ్ పన్నుల వసూళ్లపై అధికారులతో సమీక్షించారు. ప్రతి మున్సిపాలిటీ లో పెండింగ్ పన్నుల జాబితా ప్రకటించి ప్రజలకు అవగాహన కల్పించాలి. అత్యధిక పన్ను వసూలు చేసిన మున్సిపల్ కమిషనర్లకు నగదు పురస్కారాలు, ఇతర ప్రోత్సాహకాలు అందిస్తామని ఆయన ప్రకటించారు.

## 'కుంభమేళా' అధ్యయనానికి మంత్రి నారాయణ బృందం పయనం

**అమరావతి, మహానాడు:** కుంభమేళా ఏర్పాట్లు అధ్యయనానికి మంత్రి నారాయణ బృందం ప్రయాగ్‌రాజ్ పయనమైంది. ఈ బృందంలో మంత్రి నారాయణ, మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్, రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ ఉన్నారు. 2027 లో ఏపీలో జరిగే గోదావరి పుష్కరాల ఏర్పాట్ల కోసం కుంభమేళాను మంత్రి, అధికారులు అధ్యయనం చేయనున్నారు. ప్రయాగ రాజ్ లో కుంభమేళా అథారిటీ ఆఫీసును సోమవారం సాయంత్రం సందర్శించారు. కుంభమేళా ఏర్పాట్లు, రద్దీ నిర్వహణ, రాకపోకల నియంత్రణ, భద్రత చర్యలు గురించి మంత్రి బృందానికి కుంభమేళా ఆఫీసర్ విజయ్ కిరణ్ ఆనంద్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కుంభమేళా అథారిటీ కమాండ్ కంట్రోల్ రూం ను, స్నాన ఘాట్ల వద్ద ఏర్పాట్లను అక్కడి అధికారులతో కలిసి పరిశీలించారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల!

**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) విడుదల చేసింది. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలను సీఈసీ నిర్వహించనుంది. మార్చి 3న నోటిఫికేషన్.. 20న పోలింగ్, కౌంటింగ్ జరగనున్నాయి. తెలంగాణలో 5 , ఏపీలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.




మార్చి 29తో ఏపీలోని ఐదు గురు, తెలంగాణలోని ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం ముగియ నుంది. తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న ఎమ్మెల్సీలు.. మహమ్మద్ మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గే మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్, ఏపీ నుంచి ఖాళీ అవుతున్న ఎమ్మెల్సీలు..జంగా కృష్ణమూర్తి, దువ్వాడ రామారావు, పరుచూరి అశోక్ బాబు, బి. తిరుమల నాయుడు, యనమల రామకృష్ణుడు.

## వంశీ అక్రమాలపై 'సిట్'!

**అమరావతి, మహానాడు:** వల్లభనేని వంశీ అక్రమాలపై సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వంశీ అక్రమ మైనింగ్ సహా భూకబ్జాలపై సిట్ ఏర్పాటు అయింది. ఇందులో నలుగురి సభ్యులు ఉన్నారు. జి.వి.జి.అశోక్‌కుమార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటుపై ప్రభుత్వ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

08

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 24, ఫిబ్రవరి 2025

# దమ్ముంటే బీఆర్ఎస్ స్కాంలన్నీ సీబీఐకి అప్పగించండి

- దోషులందరినీ బొక్కలో వేస్తాం
- మీరు విచారణ చేస్తూ... మమ్మల్ని అరెస్ట్ చేయమంటారా?
- మీరు చీకటి ఒప్పందాలు చేసుకుని మాపై బురద చల్లుతారా?
- ఓటమి భయం సీఎంలో కన్పిస్తోంది
- సర్వేలన్నీ కాంగ్రెస్ కు 3వ స్థానమేనని తేల్చేశాయి
- అందులో ఓడినా, గెలిచినా పోయేదేమీ లేదంటున్నారు
- సర్కార్‌కు ఢోకా లేకుంటే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి ఎందుకొచ్చినట్లు?
- 51 శాతమున్న బీసీలను 46 శాతానికి తగ్గించి బుకాయిస్తారా?
- బీసీ జాబితాలో ముస్లింలందరినీ కలిపి బీసీలకు అన్యాయం చేస్తూ కూడా మేలు చేసినట్లు అబద్ధాలాడతారా?
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



హైదరాబాద్: ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగమంతా పచ్చి అబద్ధాలు, అర్ధ సత్యాలతో నిండిపోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటమి ఖాయమనే భయం ఆయనలో స్పష్టంగా కన్పిస్తోంది. ఇంటెలిజెన్స్ సహా అన్ని సర్వే సంస్థలన్నీ బీజేపీ గెలుపు తథ్యమని తేల్చేశాయి.

కాంగ్రెస్ 3వ స్థానానికి పడిపోతుందని నివేదికలివ్వడంతో దిక్కుతోచని ముఖ్యమంత్రి హడావుడిగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వచ్చి ఒకే రోజు 3 జిల్లాల్లో 3 మీటింగ్ ల్లో పాల్గొంటూ అబద్ధాలాడుతూ, ఓటర్లను బ్లాక్ మెయిల్ చేసేలా మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. గెలిచినా ఓడినా ప్రభుత్వానికి ఢోకా లేదు... నాకేం ఫరఖ్ లేదని బుకాయిస్తున్నడు. అంత ధీమా ఉంటే ఎన్నికల ప్రచారానికి ఎందుకు వచ్చినట్లు?

చరిత్రలో ఇంతవరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఏ ముఖ్యమంత్రి కూడా పాల్గొన్న దాఖలాల్లేవు. ఓటమి భయం పట్టుకుంది కాబట్టే ఎన్నికల్లో పాల్గొంటూ డబ్బు, అధికార బలంతో ఎలాగైనా గెలవాలని చూస్తున్నారు. దీనికితోడు ఓడిపోతే మీ సమస్యలను పరిష్కరించబోనంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇయాళ రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్, గొర్రెల స్కాంలపై మాట్లాడిన వ్యాఖ్యలు చూస్తే... ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నారా? లేక మేము ఉన్నామా? అనే అనుమానం వస్తోంది. లా అండ్ ఆర్డర్ రాష్ట్రం పరిధిలోనిది. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు స్కాంలు చేసింది రాష్ట్రంలోనే... దోచుకున్న సొమ్మంతా తెలంగాణ ప్రజలదే. విచారణ చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమే. కొంత మంది నిందితులను అరెస్ట్ చేసింది ప్రభుత్వమే.

లా అండ్ ఆర్డర్ మీ చేతిలో పెట్టుకుని మీరెందుకు అరెస్ట్ చేయలేదని కేంద్రాన్ని నిందించడం చూస్తుంటే నవ్వొస్తుంది. ప్రభాకర్ రావు, శ్రవణ్ విదేశాలకు పోతే.... కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు సహా ఆయా స్కాంల సూత్రధారులు తెలంగాణలోనే ఉన్నారు కదా? మరి వాళ్లను ఇన్నాళ్లుగా ఎందుకు అరెస్ట్ చేయలేదు?

అన్ని ఆధారాలున్నాయని చెబుతూ రాధాకిషన్ రావు సహా కొందరు అధికారులను అరెస్ట్ చేసి 10 నెలలకుపైగా జైల్లో ఉంచిన మీరు కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయలేదు? పైకి తిడుతున్నట్లుగా ఉంటూ నటిస్తూ కేసీఆర్ కుటుంబంతో చీకటి ఒప్పందాలు చేసుకుంటూ అరెస్ట్ కాకుండా కాపాడుతూ ఆయా కేసులను నీరుగారుస్తున్నది మీరు కాదా? మీకు నిజంగా నిజాయితీ ఉంటే ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్, గొర్రెల స్కాం, కాళేశ్వరం, కేటీఆర్ బామ్మర్ది డ్రగ్స్ వ్యవహారంపై సీబీఐ విచారణ జరపాలని లేఖ రాయండి.

ఆయా కేసుల్లో దోషులెవరైనా అరెస్ట్ చేసి బొక్కలో వేయించే బాధ్యత కేంద్రం తీసుకుంటది. రాష్ట్ర ప్రభుత్వం కోరకుండా న్యాయ స్థానాల ఆదేశాలు లేకుండా సీబీఐ తనంతట తాను విచారణ జరిపే అధికారం లేదని తెలిసి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి కేంద్రంపై బురద చల్లడం ఆయన దివాళాకోరుతనానికి నిదర్శనం.

బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ ముఖ్యమంత్రి అర్ధ సత్యాలు, అబద్ధాలతోనే ప్రజలను మభ్యపెడుతున్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 51 శాతం ఉందని, ఆ సంఖ్యను 46 శాతానికి ఎట్లా తగ్గిస్తారని అసెంబ్లీ సాక్షిగా నాటి ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న కేటీఆర్, హరీష్ రావులే చెప్పారు. మరి ఆనాడెందుకు ముస్లిం జనాభా గురించి సీఎం నిలదీయలేదు?

రాష్ట్రంలో ఉన్న ముస్లింల్లో 80 శాతం మందిని బీసీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు అమలు చేసి నిజమైన బీసీ బిడ్డల పొట్టకొడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? బరాబర్ మతపరమైన రిజర్వేషన్లను వ్యతిరేకిస్తాం. బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి బీసీ బిల్లు పంపితే కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మేం తీసుకుంటాం.

# ఫిక్స్ అయిపోండి... 5 ఏళ్లలో 'హెూదా' లేదు!

**మొదటి పేజీ తరువాయి..**

అంతేకాని రాని ప్రతిపక్ష హెూదా కోసం విలువైన సమయాన్ని, ప్రజాధనాన్ని వృథా చేయడం తగదు.

### గవర్నర్ ప్రసంగం సమయంలో వైసీపీ తీరు బాధాకరం

అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష హెూదా డిమాండు పేరుతో వైసీపీ నేలబారు వ్యూహాలు అమలు చేస్తోంది. దీన్ని ప్రజలు గమనిస్తున్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి గత కొద్ది రోజులుగా ఆరోగ్యం బాగాలేకపోయినా బడ్జెట్ సమావేశాల మొదటి రోజు ఆయన ప్రసంగించేందుకు వచ్చారు. గవర్నర్ ప్రసంగాన్ని పూర్తిస్థాయిలో వినకుండా వైసీపీ నానా యాగీ చేసింది. ప్రసంగ ప్రతులు చింపేయడం, ప్రసంగం మధ్యలో వెళ్లిపోవడం సరైన పద్ధతి కాదు. వారు అనుసరిస్తున్న వైఖరి నిజంగా బాధాకరం. గవర్నర్ ప్రసంగంలో ఏముందో తెలుసుకోకుండానే వైసీపీ నాయకులు ఇష్టానుసారం అరుపులు, కేకలు వేయడం వారి తీరును బయట పెడుతోంది.

### ముందు అసెంబ్లీకి వస్తే కదా సమయం తెలుస్తుంది

వైసీపీ నాయకుడు, వారి ప్రజాప్రతినిధులు మొదట అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలి. ప్రజల సమస్యలపై స్పందించాలి. హుందాగా చర్చల్లో పాల్గొనాలి. మొదట వైసీపీ నాయకుడు సభకు వస్తే అసెంబ్లీలో మాట్లాడేందుకు ఎంత సమయం ఇస్తారో తెలుస్తుంది. అసలు సభకే రాకుండా, రాని ప్రతిపక్ష హెూదా కోసం డిమాండ్లు చేయడం అనేది పూర్తిగా అనైతికం. మొదటి సమావేశాల్లోనే వైసీపీ నాయకులకు గవర్నర్, ముఖ్యమంత్రి, నేను తగిన గౌరవం ఇచ్చాం. 11 సీట్లే వచ్చాయని వారిని ఎవరూ తక్కువ చేసి చూడలేదు. తగిన మర్యాద ఇస్తున్నాం. అయితే, అసెంబ్లీకి రాకుండా మాకు సమయం ఇవ్వరు... మేం మాట్లాడలేం అని మాటలు చెప్పకుండా అసెంబ్లీకి వచ్చి చూస్తే సమయం ఎంత ఇచ్చారు..? మీరు ఎం మాట్లాడారో కూడా ప్రజలకు తెలుస్తుంది.

### ప్రోటోకాల్‌ను ఎవరైనా పాటించాల్సిందే

ప్రభుత్వ ప్రోటోకాల్ నిబంధనలను ఎవరైనా పాటించాల్సిందే. ప్రోటోకాల్ మేరకు మంత్రివర్గ ప్రమాణ స్వీకారం సమయంలో మంత్రుల వరుసలోనే కూర్చొన్నాను. అలాగే సోమవారం అసెంబ్లీ సమావేశాల ప్రారంభ సమయంలో కూడా గవర్నర్ ని ఆహ్వానించేందుకు రావాలని తెలిపినా– ప్రోటోకాల్ ప్రకారం స్పీకర్, ముఖ్యమంత్రి, శాసన మండలి ఛైర్మన్ వెళ్తారు అని నేను వెళ్లలేదు. ఎవరైనా ఆ ప్రోటోకాల్ ను పాటించాల్సిందే. దీన్ని వైసీపీ నాయకులు గమనించాలి. మీకు ప్రజలు ఇచ్చిన సీట్ల సంఖ్య ప్రకారం మాత్రమే హెూదా దక్కుతుంది. దాని ప్రకారం అసెంబ్లీలో మాట్లాడేందుకు, ప్రజా సమస్యలు చర్చించేందుకు తగిన సమయం ఇస్తారనేది గుర్తుంచుకోవాలి" అన్నారు.

అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద జాతీయ మీడియా ప్రతినిధులు పవన్ కల్యాణ్‌ని సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు అంశంపై ప్రశ్నించారు. 'మార్చి 14వ తేదీ ఆవిర్భావ సభ వేదికగా ఈ అంశంపై వివరంగా మాట్లాడుతాను. వక్ఫ్ బోర్డు ఉంది.. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు కూడా ఏర్పాటు కావాలి' అన్నారు. ముఖ్యమంత్రితోనూ, మంత్రివర్గంతోనూ చర్చించి మిర్చి రైతులను ఆదుకునే ఏర్పాటు చేస్తామన్నారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 24, ఫిబ్రవరి 2025||





## 'కొల్లగొట్టినాదిరో' 'హరి హర వీరమల్లు'

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న 'హరి హర వీర మల్లు' చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన 'మాట వినాలి' గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ సినిమా నుంచి రెండవ గీతం విడుదలైంది. 'హరి హర వీర మల్లు' నుంచి రెండవ గీతంగా విడుదలైన 'కొల్లగొట్టినాదిరో' పాట అద్భుతంగా ఉంది. ఈ గీతం సినిమాపై అంచనాలను మరోస్థాయికి తీసుకెళ్ళింది. పాట ప్రారంభం నుంచి ముగింపు వరకు.. ఎంతో వినసొంపుగా, శ్రోతలను కట్టిపడేసేలా సాగింది. ఇక పవన్ కళ్యాణ్ స్క్రీన్ ప్రజెన్స్ లిరికల్ వీడియోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవన్ కళ్యాణ్ సరసన జంటగా నటించిన నిధి అగర్వాల్ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. తెరపై ఈ జోడి చూడముచ్చటగా ఉంది. అలాగే ఈ పాటలో అనసూయ భరద్వాజ్, పూజిత పొన్నాడ మెరిసి తమ నృత్యంతో అదనపు ఆకర్షణగా నిలిచారు.

ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి స్వరపరిచిన 'కొల్లగొట్టినాదిరో' గీతం సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేస్తోంది. బహుళ భాషల్లో విడుదలైన ఈ గీతాన్ని ప్రతిభగల గాయనీ గాయకులు మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల, ఐరా ఉడిపి, మోహన భోగరాజు, వైష్ణవి కన్నన్, సుదీప్ కుమార్, అరుణ మేరీ ఆలపించి పాటకు మరింత మాధుర్యం తీసుకొచ్చారు.

### గ్లోబల్ ఆడియెన్స్ కోసం

## యష్ 'టాక్సిక్'



భారతీయ భాషలతో పాటుగా ఇంగ్లీష్‌లోనూ సమాంతరంగా టాక్సిక్ సినిమాను షూట్ చేస్తున్నారు. ఇలా ఇంగ్లీష్‌లో చిత్రీకరిస్తున్న మొట్టమొదటి భారతీయ చిత్రంగా టాక్సిక్ రికార్డుల్లోకి ఎక్కింది. రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళం, మలయాళంతో సహా పలు భారతీయ, అంతర్జాతీయ భాషల్లోకి డబ్ కానుంది. ఈ ప్రాజెక్టుకి అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో సమాంతరంగా ఈ చిత్రాన్ని షూట్ చేస్తుండటంతో చిత్ర నిర్మాతల నిబద్ధత ప్రతిబింబిస్తుంది. ప్రాంతీయ భాషకు వారు ప్రాధాన్యం ఇస్తూనే.. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీని రిలీజ్ చేయాలన్న ఉద్దేశాన్ని ఇలా చెప్పకనే చెప్పేశారు. గీతూ మోహన్‌దాస్ మాట్లాడుతూ..'విభిన్న భాషా, సాంస్కృతిక నేపథ్యాలలో రాబోతోన్న టాక్సిక్ మూవీని అన్ని భాషల, ప్రాంతాల ప్రేక్షకులు ఆస్వాధించేలా రూపొందిస్తున్నాం. అందుకే కన్నడ, ఆంగ్ల భాషల్లో తెరకెక్కిస్తున్నాం. మా ఈ చిత్రం అన్ని సరిహద్దుల్ని చెరిపివేస్తుందని భావిస్తున్నాం. అన్ని భాషల, సాంస్కృతిక ప్రపంచాన్ని కలిపేలా మా చిత్రం ఉంటుంది' అని అన్నారు. కెవిఎన్ ప్రొడక్షన్స్, యష్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌పై వెంకట్ నారాయణ సంయుక్తంగా నిర్మించిన టాక్సిక్ ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. కరణ గత ఏడాది ఆగష్టులో ప్రారంభమైంది. ఇప్పటి వరకు ఇండియన్ హిస్టరీలో అత్యంత భారీ ఖర్చుతో నిర్మించిన చిత్రాల్లో టాక్సిక్ ఒకటిగా నిలవనుంది.

## భట్టి చేతుల మీదుగా మల్లేశం

మల్లేశం, 8 A.M. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు



రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ "23" తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. "23" కి సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీని నిర్వహించగా, మార్క్ కె రాబిన్ సంగీతం అందించారు. స్పెషల్ స్క్రీనింగ్ సందర్భంగా, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క ఈ చిత్రం సున్నితమైన, ఆలోచింపజేసే సంఘటనల చిత్రీకరరించిన తీరుని చూసి చలించిపోయారు. అర్థవంతమైన సంభాషణను ప్రేరేపించే సామర్థ్యాన్ని గుర్తించి, కళాత్మక నైపుణ్యాన్ని ఆయన ప్రశంసించారు. డిప్యూటీ సీఎం టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్లను కూడా ఆవిష్కరించారు. ఫస్ట్ లుక్ పోస్టర్ మంటల్లో చిక్కుకున్న బస్సును, మంటల్లో చిక్కుకున్న వ్యక్తులను, ప్రాణాల కోసం తీవ్రంగా పరిగెత్తుతున్న ప్రజలను చూపిస్తుంది. ఇది గోనె సంచులలో బంధించబడిన వ్యక్తులను కూడా చూపిస్తోంది.

### 'గార్డ్ - రివెంజ్ ఫర్ లవ్'


## థియేట్రికల్ ట్రైలర్



అను ప్రొడక్షన్స్‌లో విరాజ్ రెడ్డి చీలం కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'గార్డ్'. రివెంజ్ ఫర్ లవ్ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రం థ్రిల్లింగ్ హారర్ ఎంటర్‌టైనర్‌గా రూపొందింది. ఈ మూవీ ఫిబ్రవరి 28న విడుదల కాబోతోంది. ఈ సినిమాలో మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ కథానాయికలుగా నటించారు. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్, టీజర్, పాటలతో అందరి దృష్టిని ఆకర్షించిన సంగతి తెలిసిందే.

తాజాగా గార్డ్ ట్రైలర్‌ను గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. 12 మంది టాలీవుడ్ ప్రముఖులు కలిసి ఈ ట్రైలర్‌ను విడుదల చేశారు. నటుడు శ్రీకాంత్, సుధీర్ బాబు, నిఖిల్ సిద్ధార్థ్, థమన్, ఓంకార్, తరుణ్, సుశాంత్, ఆది, అశ్విన్ బాబు, సన్నీ వీజే, సామ్రాట్, ప్రిన్స్ ఇలా అందరూ తమ తమ సోషల్ మీడియా ఖాతాలా ద్వారా ఈ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. మిస్టీరియస్ యాక్షన్‌తో ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కించారని ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. విరాజ్ రెడ్డి చీలం ఈ చిత్రంలో యాక్షన్, రొమాంటిక్ ఇలా అన్ని రకాల సీన్లలో అదరగొట్టేశాడని అర్థం అవుతోంది. ఈ చిత్రంలో యూత్‌ను ఆకట్టుకునే అంశాలెన్నో ఉన్నాయని తెలుస్తోంది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, యాక్షన్ మూమెంట్స్‌తో ఓ అద్భుతమై హారర్ ఎంటర్‌టైనర్‌గా గార్డ్ రాబోతోంది. మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ గ్లామర్ పార్ట్, ఫ్రెండ్ క్యారెక్టర్‌తో చేయించిన కామెడీ ఇలా అన్నీ కూడా ట్రైలర్‌లో హైలెట్ అవుతున్నాయి. మంచి విజువల్స్‌తో పాటు చిల్లింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాకు స్పెషల్ అట్రాక్షన్ కానుంది. ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు పెంచేసినట్టు అయింది.

## 'పెళ్లి కాని ప్రసా'ద్ ఫస్ట్ లుక్



సప్తగిరి హీరోగా అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వంలో ఓ అవుట్-అండ్-అవుట్ ఎంటర్టైనర్ రూపొందుతోంది. ఈ చిత్రాన్ని విజన్ గ్రూప్ కు చెందిన కె.వై. బాబు, థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మిస్తున్నారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రఖ్యాత నిర్మాణ సంస్థ దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (%వాఎజ%) విడుదల చేస్తుంది. టైటిల్, ఫస్ట్ లుక్ తో సహా ఈ చిత్రానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన అప్‌డేట్‌లను మేకర్స్ రివిల్ చేశారు. ఈ సినిమా పెళ్లి కాని ప్రసాద్ అనే టైటిల్ పెట్టారు. ఇది ఐకానిక్ బ్లాక్‌బస్టర్ మల్లీశ్వరిలో విక్టరీ వెంకటేష్ క్యారెక్టర్ ని గుర్తు చేస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్ సప్తగిరి పాత్ర హ్యూమర్ నేచర్ ని హైలైట్ చేస్తూ డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ ని ప్రెజెంట్ చేస్తోంది. ఈ పోస్టర్ హిలేరియస్ డిజైన్ ఈ చిత్రం హై ఎంటర్టైన్మెంట్ తో ఉంటుందని సూచిస్తుంది.



### గ్లామరస్ కిల్లర్

## అంజలి

టాలీవుడ్ అందాల తార అంజలి మరోసారి తన గ్లామర్ లుక్ తో నెట్టింట హీటెక్కించింది. సినిమాల్లో సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ తెలుగమ్మాయి, తాజాగా తన స్టన్నింగ్ ఫోటోషూట్ తో ఫ్యాషన్ ప్రపంచాన్ని షేక్ చేస్తోంది. బ్లాక్ అవుట్‌ఫిట్‌లో అంజలి చూపించిన గ్లామరస్ లుక్ అభిమానుల హృదయాలను దోచుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో అంజలి నీలిరంగపు డిజైనర్ బ్రా అలాగే డీప్ స్లిట్ గల డ్రెస్‌లో కనిపిస్తూ తన అందాన్ని మరింత హైలైట్ చేసింది. స్టైలిష్ వేర్‌లో కనిపించిన ఆమె, మాస్ క్లాస్ ప్రేక్షకులను ఒకేసారి ఆకర్షించగలిగే విధంగా తన హావభావాలను ప్రదర్శించింది. ఆమె కళ్ళలో కనిపించే భావాలు, సింపుల్ మెకప్ కర్లీ హెయిర్ స్టైల్ ఆమె లుక్‌కు మరింత గ్లామర్‌ని జోడించాయి. ఈ ఫోటోలకు "క్యాచ్ ది వైబ్" అంటూ క్యాప్షన్ ఇచ్చిన అంజలి, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ స్టైలిస్ట్ మనోగ్న గోల్లపూడి ఈ లుక్‌కు స్టైలింగ్ చేయగా, ఆహిలా ఖాన్ డిజైన్ చేసిన అవుట్‌ఫిట్‌లో ఆమె మరింత అందంగా కనిపించింది. జ్యువెల్స్ ఎంపిక, లైట్ మేకప్ ఆమెను ఒక అందమైన డివా లా మార్చేశాయి. అంజలి నటనా పరంగా సినిమాలు తగ్గించినా, సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తన అందం, స్టైల్ తో ఫ్యాన్స్‌ను కనువిందు చేస్తోంది. ఇటీవల 'గేమ్ చేంజర్' సినిమాతో ఫ్యాన్స్‌ను అలరించిన ఆమె, వెబ్ సిరీస్‌లలోనూ తళుక్కు మంటోంది. ఈ తాజా ఫోటోషూట్, ఆమెను మరోసారి ట్రెండింగ్‌లోకి తెచ్చింది.

## కామెడీ హిలేరియస్ ఫ్యామిలీ ఎమోషన్ ఎంటర్‌టైన్‌మెంట్ 'మజాకా'- నిర్మాత రాజేష్ దండా



పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్‌టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్‌టైనర్‌లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత రాజేష్ దండా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**బచ్చలమల్లి తర్వాత మీ నుంచి వస్తున్న 'మజాకా'పై మీ అంచనాలు ఏమిటి ?**

ఒక డిఫరెంట్ సినిమా చేయాలని బచ్చలమల్లి చేశాను. మజాకా మంచి ఎంటర్ టైనర్. ఫ్యామిలీ సినిమా. డైరెక్టర్ త్రినాధ్ రావు, రైటర్ ప్రసన్న స్టయిల్ లో వుండే మాస్ ఎంటర్ టైనర్. ఇకపై కూడా మంచి ఎంటర్టైన్మెంట్ వున్న సినిమాలనే చేస్తాను.

**మజాకా పాటలు ట్రైలర్ పెద్ద గ్యాప్ లేకుండా రిలీజ్ చేశారు కదా.. దీని వలన రీచ్ కి ఏమైనా ఇబ్బంది ఉందా?**

టీజర్ ముందే రిలీజ్ చేశాం. అది జనాల్లో వుంది. ట్రైలర్ కి కంటే ముందు సోమ్మసిల్లి పాట రిలీజ్ చేశాం, అది టాప్ ట్రెండింగ్ లో వుంది. మాకు రిలీజ్ డేట్ ముఖ్యం. దాని కోసం అందరం కష్టపడి పని చేశాం.

**లైవ్ షూటింగ్ ఇవ్వాలనే ఐడియా ఎవరిది ?**

అనిల్ గారిది. రిలీజ్ డేట్ కి తక్కువ టైం వుంది. ఏదైనా కొత్తగా ప్లాన్ చేయాలనుకున్నప్పుడు అనిల్ గారు ఆ ఆలోచన చెప్పారు. దానికి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.

**మజాకా పెయిడ్ ప్రిమియర్స్ ప్లాన్ చేస్తున్నారా ?**

ప్లానింగ్ లో వున్నాం. రేపు పెయిడ్ ప్రిమియర్ వేయాలని ప్లాన్ చేస్తున్నాం.

**ఆల్రెడీ సినిమా చూసుంటారు కదా.. ఎలా అనిపిస్తోంది?**

ఖచ్చితంగా చాలా మంచి సినిమా అవుతుంది. మంచి ఎంటర్ టైన్మెంట్, ఫ్యామిలీ ఎమోషన్ వున్న సినిమా. ఇంటర్వెల్ కి మంచి ట్విస్ట్ వుంటుంది. అది సెకండ్ హాఫ్ ని ఎలా లీడ్ చేస్తోందో చాలా ఇంట్రస్టింగ్ గా వుంటుంది. సందీప్ రావు రమేష్ సీన్స్, సందీప్ రీతు లవ్ స్టోరీ, అలాగే రావు రమేష్ అన్షు ట్రాక్ కూడా చాలా బావుంటుంది. సందీప్ కి భైరవ కోన కంటే బెటర్ సినిమా అవుతుంది.

**ఈ సినిమా బిజినెస్ విషయంలో హ్యాపీగా వున్నారా ?**

చాలా హ్యాపీ. ఈ సినిమాని ప్రాఫిట్స్ లో రిలీజ్ చేస్తున్నాను. సందీప్ కిషన్ గారి కెరీర్ లో ఇది బిగ్గెస్ట్ రిలీజ్.

**రావురమేష్ ఛాయిస్ ఎవరిది ?**

డైరెక్టర్ ఫాదర్ రోల్‌కి ముందు నుంచి రావు రమేష్ గారిని అనుకున్నారు. ఆయన పెర్ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఇందులో కామెడీ చాలా ఫ్రెష్ గా వుంటుంది.

**అనిల్‌తో మీ కొలాబరేషన్ ఎలా వుంది ?**

నెక్స్ట్ ఇయర్ ఓ పెద్ద ప్రాజెక్ట్ చేస్తున్నాం. ఈ ఇయర్ లోనే అనౌన్స్ మెంట్ వుంటుంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144